## ఆరు గ్యారంటీలో విఫలమైన ప్రభుత్వం

- కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పాతాళానికి తొక్కడానికి ప్రజలు వేచి చూస్తున్నారు
- రంగారెడ్డి జిల్లా ఓబీసీ కన్వీనర్ ఎల్గని వెంకటేష్ గౌడ్





తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | సోమవారం 10 మార్చి 2025 | పేజీలు-12


# గర్భధారణలో మధుమేహం నివారణపై జాతీయ కార్యాచరణకు పిలుపునిచ్చిన డాక్టర్ జితేంద్ర సింగ్

- జెస్టేషనల్ మధుమేహాన్ని జాతీయ బాధ్యతగా పరిగణించాలి: తక్షణ చర్యలకు మంత్రి పిలుపు
- యువశక్తి వృథా అయితే భారత భవిష్యత్తు ప్రమాదంలో పడుతుంది: మధుమేహ సంక్షోభంపై జితేంద్ర సింగ్ హెచ్చరిక
- మధుమేహం మహమ్మారిని ఎదుర్కోవడానికి ప్రభుత్వ, ప్రైవేట్ సమన్వయం కీలకం: మంత్రి





వివరాలు 2లో..


# సంస్కృతి సాంప్రదాయాలను పాటించాలి







**సిద్దిపేట ప్రజాజ్యోతి:**

తల్లిదండ్రులను గౌరవించడం మనందరి సంస్కృతి అని బిస్మార్ట్ అసోసియేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి జగ్గు మల్లారెడ్డి అన్నారు. క్రాంతి పాఠశాలలో ఆదివారం ప్రత్యక్ష దైవాలకు పాదాభివందనం పేరిట విద్యార్థులచే తల్లిదండ్రులకు పాదాభివందనం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో సమాజం పట్ల విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. విద్యార్థి జీవితంలో క్రమ శిక్షణ ఎంత ముఖ్యమని అన్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదవడంతో పాటు పెద్దలను తల్లిదండ్రులను గౌరవించడం నేర్చుకోవాలని అప్పుడే ఉన్నత స్థాయిని చేరుకుంటామని అన్నారు. పాఠశాల చైర్మన్ అర్పిత భగవాన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రమ శిక్షణ నేర్పించడం మన అందరి బాధ్యత అని అన్నారు. కార్య క్రమంలో ప్రముఖ సైకాలజిస్ట్ శ్రీనివాస్, పాఠశాల ప్రిన్సిపాల్ కుమార స్వామి, జర్నలిస్టు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్, సెక్టోరియల్ అధికారి భేతి భాస్కర్, అడ్వైజర్ మహేందర్, వందలాది సంఖ్యలో విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.


## ఆరు గ్యారంటీలో విఫలమైన ప్రభుత్వం

- కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పాతాళానికి తొక్కడానికి ప్రజలు వేచి చూస్తున్నారు
- రంగారెడ్డి జిల్లా ఓబీసీ కన్వీనర్ ఎల్గని వెంకటేష్ గౌడ్


**మొయినాబాద్ మార్చి 09 (ప్రజా జ్యోతి)**




చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేసే దిశగా కనీసం ప్రయత్నం చేసేది తెలంగాణ ప్రజల పైన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎటువంటి చిత్తశుద్ధి లేదు. ఒక వార్త ఇంటర్వ్యూలోకి వెళ్లిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవు 6 గ్యారంటీ ఆమలు కాదు అని ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కడం జరిగింది. పైగా స్థానిక ఎలక్షన్ల సమయం అయిపోయిన. ఈగో అగో అని కాలయాపన చేయడం జరిగింది. ఎందుకు అంటే ప్రజలు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేతగాని ప్రభుత్వమని నిలదీస్తు న్నారు ఎక్కడికక్కడ కేంద్రం నుంచి ఎన్ ,ఆర్ ,జి.ఎస్ క్రింద నిధులు కేటాయించడంతో తెలంగాణ అభివృద్ధి పథంలో నడుస్తుంది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఎన్ ,ఆర్ ,జి.ఎస్ ,ఫండ్స్ కూడా మేమే ఇస్తున్నా మని కల్లిబుల్లి కబుర్లు చెప్పి కాలయాపన చేస్తున్నారు. ప్రజలకు నిజాలు తెలియడంతో బిఆర్ఎస్ కి పట్టిన గతి కాంగ్రెస్ ప్రభుత్వం కి పట్టుతుందని ముందే పసిగట్టి స్థానిక ఎలక్షన్లకు కూడా పోవడం లేదు రాష్ట్ర ప్రభుత్వం. ఎలక్షన్ ఎప్పుడు పెట్టిన ఎక్కడ పెట్టిన తెలంగాణలో భారతీయ జనతా పార్టీ సిద్ధంగా ఉంది కచ్చితంగా స్థానిక ఎలక్షన్ లోనైనా కార్పొరేషన్ ఎలక్షన్ అయిన భారతీయ జనతా పార్టీ గెలిచి తీరుతుంది, రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని పాతాళానికి తొక్కడానికి ప్రజలు వేచి చూస్తున్నారు,

# కట్ట మైసమ్మ దేవాలయం వద్ద సిసి రోడ్డు నిర్మాణం



**తాండూర్ మార్చి 9 ప్రజా జ్యోతి:**

తాండూరు మండలం కోనాపూర్ గ్రామ శివారులో గల కట్ట మైసమ్మ దేవాలయం వద్ద సిసి రోడ్డు నిర్మాణం పనులు చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాజు గౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో దేవాలయాల అభివృద్ధితో పాటు గ్రామ అభివృద్ధి కోసం నిధులు కేటాయించడం సంతోషకర మన్నారు. సమీప పొలాలకు చెందిన రైతులు ఈ దేవాలయం వద్ద పంటల సమయంలో ప్రత్యేక పూజలు చేస్తారని చెప్పారు.ఆలయ వద్ద విశాలమైన స్థలం ఉన్నప్పటికీ ఇబ్బంది కరంగా ఉండేదని చెప్పారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో నిధులు విడుదల చేయించి ఆలయం వద్ద అభివృద్ధి పనులు చేపట్టామన్నారు.

# ముదిరాజ్ ల కు స్థానిక సంస్థ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి...

**– బిజెపి రాష్ట్ర నాయకులు పురం మహేష్ ముదిరాజ్**

**మనోహరాబాద్, మార్చ్ 09 ( ప్రజా జ్యోతి )**



రానున్న స్థానిక సంస్థల్లో జనాభా ప్రాతిపదికన ముదిరాజ్ లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీజేపీ రాష్ట్ర నాయకులు పురం మహేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు ముదిరాజులు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని వారికి అన్ని రంగాల్లో రాజకీయ పార్టీల్లో అధిక ప్రాధాన్యత కల్పించాలని ఆదివారం, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 42 శాతం ముదిరాజ్ లకు రిజర్వేషన్లు కల్పించిన తర్వాతనే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న ముదిరాజ్ లకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముది రాజులను గుర్తించి వారికి తగిన ప్రాధాన్యత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ముదిరాజులను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే వినియో గించుకుంటున్నారు తప్ప ఏ రంగంలో కూడా వారికి ప్రాధాన్యత కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా ముదిరాజులకు ప్రాధాన్యత కల్పించలేదన్నారు స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా ప్రాతిపదికన ముదిరాజులకు అధిక ప్రాధాన్యత కల్పించి సేకర్వేషన్లు పెంచి స్థానిక సంస్థల్లో సీట్లు పెంచి కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం రాజకీ యాల్లో బీసీ ఐక్యత కోసం ఉద్యమం ఊపందుకుందని ఈ తరుణంలో కూడా బీసీ వర్గానికి పెద్ద పీట వేయడంతో పాటు ముదిరాజులకు కూడా తగిన ప్రాధాన్యత కల్పించాలన్నారు. ఏ విధంగా చూసిన ముదిరాజులే ఎక్కువ జనాభా ఓటర్లు ఉన్నారని కానీ అత్యున్నత స్థానాల్లో ఎక్కడా కూడా వారికి తగిన గుర్తింపు లేదని అన్నారు. ఇప్పటికైనా రాజకీయ పార్టీల అధినేతలు, ప్రభుత్వాలు ముది రాజులకు గుర్తింపు ఇచ్చి వారిని రాజకీయ ఆర్థిక రంగాల్లో ముందుకు తీసుకు పోవాలని అందుకు అందరూ సహకరించాలని కోరారు.

# గర్భధారణలో మధుమేహం నివారణపై జాతీయ కార్యాచరణకు పిలుపునిచ్చిన డాక్టర్ జితేంద్ర సింగ్

-మొదటిపేజీ తరువాయి

**మార్చి 9, హైదరాబాద్:**

దేశంలో పెరుగుతున్న మధుమేహాన్ని నియంత్రించడానికి గర్భధారణలోనే నివారించడం చాలా ముఖ్యమని కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ సహాయ మంత్రి(స్వతంత్ర హోదా), భూ విజ్ఞాన, పీఎంఓ సహాయ మంత్రి, అణుశక్తి విభాగం, అంతరిక్షం, సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పింఛన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. భారత్‌లో వేగంగా వ్యాప్తి చెందుతున్న మధుమేహ మహమ్మారిని అరికట్టడానికి ముందస్తు పరీక్షలు తక్షణ అవసరం అని పేర్కొన్నారు. డయాబెటిస్ ఇన్ ప్రెగ్నెన్సీ స్టడీ గ్రూప్ ఇండియా(డీఐపీఎస్ఐ) 19వ వార్షిక సదస్సులో ఆయన మాట్లాడుతూ.. గర్భధారణలో మధుమేహం కేవలం వైద్య సమస్య మాత్రమే కాదని, మాతాశిశు ఆరోగ్యంపై దీర్ఘకాలిక ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకుంటే ఇదొక జాతీయ బాధ్యతగా పరిగణించాలని చెప్పారు. “గర్భధారణలో జెస్టేషనల్ మధుమేహం తల్లిని మాత్రమే కాదు, పూర్తిగా ఒక తరం భవిష్యత్తును ప్రభావితం చేస్తుంది. గర్భధారణ సమయంలో మధుమేహాన్ని నివారించడం వల్ల ఈ మహమ్మారి వ్యాప్తిని నిరోధించవచ్చు. దీనిని ఎదుర్కోవడం సమష్టి జాతీయ ప్రయత్నంగా ఉండాలి” అని ప్రధానంగా పేర్కొన్నారు. మధుమేహం నివారణ చర్యలను ప్రధాన ఆరోగ్య కార్యక్రమాలలో ఏకీకృతం చేయాలని విధానకర్తలు, ఆరోగ్య సంరక్షణ నిపుణులను కోరారు. స్వయంగా మధుమేహ వైద్య నిపుణుడైన జితేంద్ర సింగ్ యువ భారతీయులలో డయాబెటిస్ ప్రాబల్యాన్ని వివరించారు. దీనిని నియంత్రించకపోతే దేశానికి స్వాతంత్ర్యం వచ్చి శతాబ్ది పూర్తయ్యే 2047 నాటికి దేశ శ్రామిక శక్తిపై తీవ్ర ప్రభావం చూపుతుందని హెచ్చరించారు. భారత్ యువ దేశమని తాము మాట్లాడుతున్నామని, కానీ మధుమేహం, దానికి సంబంధించిన సమస్యలతో యువత శక్తి వృథా అయితే భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని అన్నారు. గర్భధారణలో మధుమేహం దేశంలో దాదాపు 15-20% మంది గర్భిణీ స్త్రీలను ప్రభావితం చేస్తోందని, ఇది ప్రపంచ సగటుల కంటే బాగా ఎక్కువ అని, దాని నివారణ ప్రజారోగ్య ప్రాధాన్యతల్లో కీలకంగా ఉంటుందని పేర్కొన్నారు. జీవనశైలిలో మార్పులు, పెరుగుతోన్న ఊబకాయం కారణంగా యువతలో టైప్ 2 మధుమేహం ప్రమాదకర స్థాయిలలో పెరుగుతోందని డాక్టర్ జితేంద్ర సింగ్ అభిప్రాయపడ్డారు. తక్షణ చర్యలు లేకుంటే హృదయ సంబంధ వ్యాధులు, మూత్రపిండాల వైఫల్యం, నాడీ సంబంధిత రుగ్మతలతో సహా మధుమేహ సంబంధిత సమస్యల విస్ఫోటనాన్ని దేశం చూడొచ్చని హెచ్చరించారు. ‘ఇది కేవలం ఆరోగ్యపరమైన సవాలు మాత్రమే కాదు. ఇది ఒక సామాజిక-ఆర్థిక సమస్య. పనిచేసే వయస్సులో ఉన్న మన శ్రామిక జనాభాలో ఎక్కువ భాగం మధుమేహంతో పోరాడుతుంటే జాతీయ స్థాయిలో ఉత్పాదకత ప్రభావితం అవుతుంది. మన ఆరోగ్య సంరక్షణ వ్యవస్థపై భారం పడుతుంది” అని ఆయన వ్యాఖ్యానించారు. అవగాహనను పెంచే కార్యక్రమాలు, జీవనశైలి మార్చే పనులు, ముందస్తు నిర్ధారణ పరీక్షల వంటి తక్షణ చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. 1980వ దశకంలో మధుమేహం కోసం ‘స్పాట్ టెస్ట్’ను ప్రవేశపెట్టడంలో డీఐపీఎస్ఐ వ్యవస్థాపకులు డాక్టర్ వి.శేషయ్య చేసిన మార్గదర్శక కృషిని మంత్రి ప్రశంసించారు. ఈ పద్ధతిపై మొదట్లో సందేహాలు నెలకొన్నప్పటికీ ఇప్పుడు విస్తృతంగా ఆమోదం పొందింది. ప్రభుత్వ ఆస్పత్రులు, ఓపీడీల్లో సరళీకృత నిర్ధారణ పరీక్షల ప్రక్రియను అమలు చేయాలని, దీనిలో వాలంటీర్లు ప్రాథమిక బీఎంఐ, గ్లూకోజ్ స్థాయిలను కొలిచి ముందుగానే మధుమేహాన్ని గుర్తించాలని ఆయన సూచించారు. నానాటికీ అభివృద్ధి చెందుతోన్న ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ గురించి మాట్లాడుతూ ప్రభుత్వ-ప్రైవేట్ సహకారం మరింత పెరగాలని కోరారు. భారత్ ఇటీవల అంతరిక్షం, అణు ఇంధనం, బయోటెక్నాలజీలో విజయవంతంగా సాధించిన పురోగతిని దీనికి ఉదాహరణలుగా చెప్పారు. “ ప్రపంచంలో ఏ ప్రభుత్వమూ ఒంటరిగా అన్నీ చేయలేదు. ఆరోగ్య సంరక్షణ విషయంలో ప్రభావవంతంగా పనిచేసే పరిష్కారాలకు కావాలనుకుంటే ప్రైవేటు రంగాన్ని కీలకమైన భాగస్వామిగా ఆ పనిలో నిమగ్నం చేయాలి” అని చెప్పుకొచ్చారు. కోవిడ్ -19 వ్యాక్సిన్‌ను భారత్ విజయంవంతంగా అభివృద్ధి చేయటం, మొట్టమొదటి స్వదేశీ యాంటీబయోటిక్, హీమోఫీలియా విషయంలో జన్యు చికిత్స ట్రయల్స్‌ను మధుమేహంపై పరిశోధన, చికిత్సకు నమూనాలుగా వర్తింపచేయడం గురించి మాట్లాడారు. ప్రభుత్వ- ప్రైవేటు సమన్వయం భారత శాస్త్రీయ ముఖచిత్రాన్ని మార్చేసిందని, అదే నమూనాను ఇప్పుడు ఆరోగ్య సంరక్షణ, మధుమేహం నివారణకు వర్తింపజేయాలని అన్నారు. భారత్‌లో పెరుగుతోన్న బాల్య స్థూలకాయం సమస్యను గుర్తిస్తున్నట్లు డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. ఇది ఇప్పుడు ప్రపంచంలో మూడో స్థానంలో ఉంది. ఇది టైప్ 2 మధుమేహం ప్రారంభానికి ఆజ్యం పోస్తోందని హెచ్చరించారు. భవిష్యత్ తరాల్లో మధుమేహం సంబంధిత సమస్యలను నివారించటానికి జీవనశైలి మార్పులపై అవగాహన కార్యక్రమాలను ముమ్మురం చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా కాబోయే తల్లులలో ప్రత్యేకంగా అవగాహన తీసుకురావాలని కోరారు. మధుమేహం నివారణకు ప్రభుత్వం నిబద్ధతతో ఉన్నట్లు ప్రసంగం ముగింపులో డాక్టర్ జితేంద్ర సింగ్ పునరుద్ఘాటించారు. మహమ్మారిని ఎదుర్కోవడంలో వైద్య సమాజం చురుకైన చర్యలు తీసుకోవాలని కోరారు. దేశ భవిష్యత్తును కాపాడుకోవడానికి ఏకైక మార్గం మన తదుపరి తరంపై నివారించదగిన వ్యాధుల భారం పడకుండా చూడటమేనని అన్నారు. చర్యలు తీసుకోవాల్సిన సమయం ఆసన్న మైందని, మధుమేహం పై సమష్టి పోరాటంలో భాగస్వాములు కావాలని ఆరోగ్య నిపుణులు, పరిశోధకులు, విధాన నిర్ణేతలకు పిలుపునిచ్చారు.

# నాణ్యత లేని ప్రసాదం ఉడికి ఉడకని అన్నంతో పులిహోర ప్రసాదం

**– ఆగ్రహం వ్యక్తం చేస్తున్న మైసమ్మ దేవత భక్తులు**

**జడ్చర్ల మార్చి 9 (ప్రజా జ్యోతి)**





నియోజకవర్గంలోని నవాబుపేట మండల పరిధిలోని పర్వతాపూర్ అటవీ ప్రాంతంలో వెలసిన మహిమాన్విత పర్వతాపూర్ మైసమ్మ దేవత ప్రసాదాల తయారీ విషయంలో టెండర్ దారులు నాణ్యతకు తిలోదకాలు ఇచ్చారని భక్తులు ఆరోపిస్తున్నారు. ఆదివారం కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్న మండల కేంద్రానికి చెందిన అమ్మవారి భక్తుడు లడ్డు, పులిహోర ప్రసాదాలు కొనుగోలు చేశారు. ఆ లడ్డులు నాణ్యత లేకుండా గట్టిగా ఉన్నాయి. పులిహోర ఉడికి ఉడకని అన్నంతో తయారుచేసి ఉన్నది. దాంతో నివ్వెర పోయిన ఆ భక్తుడు విషయాన్ని మండల విలేకరులకు చేరవేశాడు. దేవాదాయ శాఖ అధికారులు, దేవస్థానం పాలకవర్గం చైర్మన్, సభ్యులు పట్టించుకోకపోవడం వల్లే ప్రసాదాల తయారీలో ఇలాంటి దుస్థితి నెలకొందని ఆయన ఆరోపించారు. ఈ విషయమై పర్వతాపూర్ మైసమ్మ దేవస్థానం పాలకవర్గ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డిని (ప్రజాజ్యోతి) దిన పత్రిక వివరణ కోరగా ప్రసాదాల తయారీ నాణ్యత విషయంలో రాజీ పడే ప్రసక్తే ఉండదని, ఒకవేళ ఆదివారం కొంత పొరపాటు జరిగి ఉండవచ్చునని అన్నారు. మరోసారి ఇలాంటి పొరపాట్లు జరగకుండా చర్యలు తీసు కుంటామని హామీ ఇచ్చారు. చిన్న చిన్న విషయాలను రాద్ధాంతం చేసి అమ్మవారి ప్రతిష్టకు భంగం కలిగించకూడదని ఆయన భక్తులకు విజ్ఞప్తి చేశారు.

# శ్రీ సాయి తేజస్వి పాలి క్లినిక్‌లో ఉచిత వైద్య శిబిరం

**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి 09 (ప్రజా జ్యోతి)**

హయత్ నగర్ డివిజన్ పరిధిలోని సూర్య నగర్ కాలనీ కుంట్లూర్ రోడ్ నెంబర్ 4లో ఆదివారం శ్రీ సాయి తేజస్వి పాలి క్లినిక్ డయాగ్నోస్టిక్ సెంటర్ అండ్ ఫార్మసీలో చిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఉచిత వైద్య శిబిరానికి పరిసర ప్రాంతాల కాలనీలా ప్రజలు పరిసర ప్రాంతాల కాలనీల ప్రజలు భారీ సంఖ్యలో విచ్చేసి ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కన్సల్టెంట్ సీనియర్ ఫిజీషియన్ డయాబెటాలజిస్ట్ యశోద హాస్పటల్ డాక్టర్ గుత్తా శశిధర్ రెడ్డి ఉచిత వైద్య శిబిరానికి విచ్చేసిన రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన రోగులకు 50% రాయితీతో వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సాయి తేజశ్రీ పాలి క్లినిక్ మేనేజింగ్ డైరెక్టర్ జక్కి వీరస్వామి గౌడ్ మాట్లాడుతూ బీపీ థైరాయిడ్ షుగర్ అంటూ వ్యాధులు జ్వరం సాధారణ చారి సమస్యలు దగ్గు జలుబు డయేరియా కామెర్లు అజీర్ణ సమస్యలు మూత్రంలో మంట తలనొప్పి రక్తహీనత మొదలైన అన్ని రకాల దీర్ఘకాలిక వ్యాధులకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి అనుభవజ్ఞులైన వైద్యుల పైరవేక్షణలో మెరుగైన చికిత్స అందించడం జరుగుతుందని, రక్త పరీక్షలపై 50 శాతం రాయితీ



వెసులుబాటు కలదని, ఈ అవకాశాన్ని సూర్య నగర్ కాలనీ, శుభోదయ కాలనీ పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ కళ్యాణి, జి.ఎన్.ఎం స్వప్న, సిబ్బంది పాల్గొన్నారు.

# అనాధలను ప్రయోజకులుగా చేయడం సేవా దృక్పథమే

- రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్
- గీవర్గీస్ మార్, యూహానోన్ మార్
- ఘనంగా బాలగ్రామ్ 40వ వార్షికోత్సవ వేడుకలు
- డైరెక్టర్ థామస్ కుట్టి రాంబన్ ఆధ్వర్యంలో ఉత్సవాలు
- బాలగ్రామ్ సంస్థకు ఆదర్శంగా నిలుస్తున్న విద్యార్థులు



**యాచారం, మార్చి 09 (ప్రజాజ్యోతి):**

అనాధలు, పేదలను ఆదరిస్తూనే చేరదీస్తున్న బాలగ్రామ్ సేవలు నిరంతరంగా కొనసాగించడం పేదల పట్ల అనాధల పట్ల ఉన్న సేవా తత్పరతను తెలియజేస్తుందని రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్, గీవర్గీస్ మార్, యూహానోన్ మార్ అన్నారు. బాలగ్రామ్ వద్ద ఆదివారం బాలగ్రామ్ డైరెక్టర్ థామస్ కుట్టి రాంబన్ ఆధ్వర్యంలో బాలగ్రాం సంస్థ ఆవిర్భావ 40వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో ముఖ్య అతిథులుగా దీపక్ జాన్, గీవర్గీస్ మార్, యూహానోన్ మార్, సెయింట్ గ్రిగోరియస్ పాఠశాల ప్రిన్సిపల్ రేచల్ పాల్గొన్నారు. వారందరిని బాల గ్రామ్ నిర్వాహకులు సగౌరవంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడారు. ప్రేమే మార్గం, సేవే లక్ష్యంగా ఎంచుకొని తెలంగాణ, ఆంధ్రాలో అనేక మంది పేద పిల్లల్ని అనాధల్ని గుర్తించి చిన్ననాటి నుంచి విద్యాభ్యాసంలో తీర్చిదిద్దుతూ ప్రయోజకులుగా తీర్చిదిద్దుతున్న తీరు సేవా దృక్పథానికి నిదర్శనం అన్నారు. బాల గ్రామ్ ద్వారా దాదాపు 500 మంది విద్యార్థులు ఉన్నతమైన విద్యనభ్యసించి పలు స్థలాల్లో ఉన్నత స్థానాల్లో స్థిరపడి బాల గ్రామ్ సంస్థకు ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. మున్ముందు సేవా దృక్పథంతో కూడిన మరిన్ని సేవల్ని కొనసాగించేందుకు బాలగ్రామ్ సంస్థ ముందుకెళ్తుందని అన్నారు. అనంతరం పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన వారిని సన్మానించి అభినందన పత్రాలు బహుకరించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో గిగి థామస్ ఇతరులతో పాటు విద్యార్థులు పాఠశాల టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# బిబడుగు, బలహీన వర్గాలపై జరుగుతున్న అణచివేత, దురాగతాలు, దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన మహాయోధుడు "సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్"

- బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ మార్చి 9(ప్రజా జ్యోతి)**



130 - సుభాష్ నగర్ డివిజన్ సూరారం కాలనీ తెలుగు తల్లి నగర్ లో కౌండిన్య మహాముని గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్" విగ్రహావిష్కరణ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ విప్ కెపి.వివేకానంద్ పాటుగా శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్, మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై "సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్" విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలపై జరుగుతున్న అణచివేత, దురాగతాలు, దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన బలహీనవర్గాల మహాయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. అంతకముందు స్థానికంగా గల రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో ముఖ్య అతిథులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జబర్దస్త్ ఫేమ్ అభినవ్, కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, ఫిషరీస్ కోఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, ములుగు మాజీ ఎంపీపీ అంజన్ గౌడ్, సీఐ వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు వారాల వినోద్, వెంకటయ్య, తారా సింగ్, గుబ్బాల లక్ష్మీ నారాయణ, రాజ్ కుమార్, డివిజన్ గౌడ సంఘం ప్రెసిడెంట్ కొత్త గౌడ సతీష్ కుమార్, కౌండిన్య మహాముని గౌడ సంఘం అధ్యక్షులు ఎంఎస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి జిత్తుల బాలక్రిష్ణ గౌడ్, కోశాధికారి సూరగాని వెంకట్ సుబ్బారావు గౌడ్, సంఘం సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీగా విజయం సాధించిన శ్రీ పాల్ రెడ్డికి సన్మానం

-జిల్లా పిఆర్టియు టీఎస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మానయ్య, ప్రభు




**అందోలు, మార్చ్ 09 (ప్రజా జ్యోతి):**

వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులుగా విజయం సాధించిన పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు, పింగిలి శ్రీపాల్ రెడ్డిని పి ఆర్ టి యు టీఎస్ జిల్లా శాఖ పక్షాన జిల్లా అధ్యక్షులు ఆకుల మానయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల ప్రభుల ఆధ్వర్యంలో శాలువా పూలమాల, పూల బొకేతో ఘనంగా సన్మానించారు. ఆదివారం పి ఆర్ టి యు టి ఎస్ హైదరాబాద్ నారాయణగూడ లోని కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర శాఖ ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో భాగంగా పి ఆర్ టి యు టి ఎస్ సంగారెడ్డి జిల్లా శాఖ తరపున అక్కడికి వెళ్లి సన్మాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి గుండు లక్ష్మణ్, టీ బేస్ రాష్ట్ర అధ్యక్షులు పి పి రాథోడ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మన్మధ కిషోర్, కే దేవి సింగ్, కిఫాయత్అలీ, గుమ్మడిదల మండల శాఖ అధ్యక్షుడు విజయ్ కుమార్, రాష్ట్ర బాధ్యులు నాగభూషణం, అప్పి రెడ్డిలు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీవేంకటేశ్వర స్వామి దేవస్థానము 38వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో

-పాల్గొన్న ఎమ్మెల్యే టిఆర్ఆర్ దంపతులు



**పరిగి, మార్చి 09 (ప్రజాజ్యోతి):**

పరిగి పట్టణంలో శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం 38వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మొదటిరోజు పూజ కార్యక్రమాల్లో పాల్గొన్న పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి-ఉమారెడ్డి దంపతులు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా వేద పండితులు వేదస్వస్తి, మహాగణపతి పూజ, విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, స్వామి వారికి అభిషేకం, ధ్వజరోహణం, పంచగవ్యపాశణం, గోవు పూజ, మృత్యుగ్రహణం, అంకుర్వాణం, దీక్షాధారణం, బుత్వాగ్వణం, అగ్నిప్రతిష్ఠ, అవాహిత భగవద్గీతాహవనం హెూమం మండప అరాధనులు, పూజలు గోమాలు, హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద గోష్ఠి పూజా, సుదర్శనయాగం, సాయంకాల హెూమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిగి పట్టణవాసులు తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో స్త్రీలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టాలి

- స్కీమ్ వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయాలి

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి మార్చ్ 09 (ప్రజా జ్యోతి):

దేశంలో రోజురోజుకు స్త్రీలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టాలని, మహిళలపై దాడులు, అత్యాచారాలు, హత్యలు చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని, మహిళలకు అసెంబ్లీ, పార్లమెంట్లో వెంటనే రిజర్వేషన్లు అమలు చేయాలని నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో జరిగిన శ్రామిక మహిళా దినోత్సవ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు వెంకట రామిరెడ్డి డిమాండ్ చేశారు. దేశాన్ని భారత"మాత"గా భూమిని భూ"మాత"గా దేవతలను దుర్గా"మాత"గా స్త్రీలను పొగడ్తలతో ముంచెత్తడమే తప్పవారి హక్కుల కొరకు పాలకులు కృషి చేయడం లేదన్నారు. మణిపూర్ లో బాలికల్ని నగ్నంగా ఊరేగించిన ఘటన ఉన్నావో బాలికని అత్యాచారం, హత్య ఘటన దేశంలో మహిళల దీనస్థితికి అద్దం పడుతున్నాయి. ప్రస్తుతం దేశంలో కేంద్రంలో పరిపాలిస్తున్న ప్రభుత్వం సాంప్రదాయాల పేరుతో మతం పేరుతో మహిళల్ని అణిచి వుంచే ప్రభుత్వం అన్నారు. గతంలో న్యూయార్క్ నగరంలో జరిగిన పోరాట స్ఫూర్తితో వచ్చినటువంటి మార్చి 8 దినాన్ని పోరాట దినంగా మనం



పరిగణించి మహిళలంతా ఐక్యంగా తమ హక్కుల కొరకు ఉద్యమించాలన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభకు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోవిందరాజు అధ్యక్షత వహించి మాట్లాడుతూ మహిళలందరూ ఐక్యంగా ఉండి తమ హక్కుల్ని సాధించుకోవాలని కనీస వేతనాన్ని సాధించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ అమీనా బేగం, సుజాత, ఎస్ పార్వతమ్మ, వెంకటలక్ష్మి, వెంకటమ్మ, గోవిందమ్మ, యశోద, ఇందిరమ్మ, తదితరుల తదితర నాయకులు పాల్గొన్నారు నాయకురాలు ఆర్పీ యూనియన్ నాయకురాలు ఎన్ జ్యోతి గౌడ్ అంగన్వాడి ఎస్ మంజుల నాయకురాలు పాల్గొన్నారు.

# గతంలో రెండవ బాంబాయిగా మదనాపురం ప్రసిద్ధి...

- నేడు కనీస సౌకర్యాలకు నోచుకోని దుస్థితి
- మదనాపురంలో కనీస సౌకర్యాలు కల్పించండి
- బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్

వనపర్తి ప్రతినిధి, మార్చి 09(ప్రజా జ్యోతి):

మదనాపూర్ మండల ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాచాల చేపట్టిన మార్నింగ్ వాక్ కార్యక్రమం ఆదివారం మదనాపూర్ మండల కేంద్రంలో ప్రారంభమైంది. అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్థానిక ప్రజలతో కలిసి సంత సాగే స్థలాన్ని, రైల్వే స్టేషన్, ఊకచెట్టు వాగు, మార్కెట్ యార్డు తదితర ప్రాంతాలను పరిశీలిస్తూ మార్నింగ్ వాక్ చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ స్థానిక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలనే ఏకైక లక్ష్యంతో మార్నింగ్ వాక్ కార్యక్రమం చేపట్టామన్నారు. పూర్వం రెండవ బొంబాయి గా ప్రసిద్ధి గాంచిన మదనాపూర్ నేడు కనీస సౌకర్యాలకు కూడా నోచుకోక పోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో జూనియర్ కళాశాల లేకపోవడంతో విద్యార్థులు వేరే ప్రాంతానికి వెళ్లి చదువు కోవటానికి చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని వెంటనే ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలన్నారు. ఊకచెట్టు వాగుపై బ్రిడ్జి నిర్మాణం వీలైనంత త్వరగా పూర్తి చేయాలని, లేనిపక్షంలో వచ్చే వర్షాకాలం ప్రజల రాకపోకలకు తీవ్ర ఆటంకం కలిగే అవకాశం ఉందన్నారు.ఇక్కడి రైల్వే స్టేషన్లో చాలవరకు ఎక్స్ ప్రెస్ రైళ్లు ఆగడం లేదని, ఈవిషయమై ఎన్నో సార్లు రైల్వే అధికారులకు ప్రజాప్రతినిధులకు విన్నవించినా ఏ ప్రయోజనం లేకుండా పోయిందని,ఈవిషయంపై స్థానిక ఎంపీ దృష్టి సారించి కేంద్ర ప్రభుత్వం, రైల్వే బోర్డు అధికారులతో మాట్లాడి అన్ని రైళ్లు ఆగేలా కృషి చేయాలన్నారు.మండల కేంద్రంలో ప్రత్యేకంగా సంతకు స్థలం కేటాయించకపోవడంతో రోడ్డుమీదనే అమ్మకాలు సాగిస్తున్నారని, దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు అవుతున్నాయని, సంత జరిగే సోమవారం రోజు బస్సులు లోపలికి వచ్చే అవకాశం లేకవడంతో బయట నుంచే వెళుతున్నాయని,దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు



పడుతున్నారన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సంతకు ప్రత్యేక స్థలం కేటాయించాలని కోరారు.మండల కేంద్రంలో బస్టాండు లేకపోవడంతో ప్రజలు ఎండకు, వర్షానికి రోడ్డుమీద నిలబడి బస్సుల కోసం ఎదురుచూడాల్సిన దుస్థితి ఉందని, ప్రయాణికుల సౌకర్యార్థం బస్టాండు నిర్మించాలని, అప్పటి వరకు కనీసం బస్ షెల్టర్లు ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రంలో కొత్త మండలాలు ఏర్పాటు చేసిన గత ప్రభుత్వం వాటికి స్వంత భవనాలు నిర్మించకుండా విస్మరించిందని, ప్రజా ప్రభుత్వంలో నైనా వీలైనంత త్వరగా వాటికి స్వంత భవనాలు నిర్మించాలని కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేయాలని,మార్కెట్ యార్డు స్థలం చాలా వరకు కబ్జాకు గురైందని, సరిహద్దుకు వెంటనే కంచె ఏర్పాటు చేసి కబ్జా కాకుండా చర్యలు చేపట్టాలన్నారు.ఏసుకుంట రిజర్వాయర్ కింద చివరి ఆయకట్టు రైతులకు నీరు అందక పంటలు ఎండిపోతున్నాయని,కాలువ మరమ్మతులు చేసి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి జిల్లా అధ్యక్షులు వనం తిరుపతయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, మండల అధ్యక్షులు మహేందర్ నాయుడు, కన్వీనర్ నరసింహ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు కొన్నూరు గూడుషా, మహిళా విభాగం జిల్లా కన్వీనర్ స్వప్న యాదవ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్ రజక, నారాయణ పేట జిల్లా అధ్యక్షులు చిట్యాల లక్ష్మణ్,వనపర్తి పట్టణ అధ్యక్షులు దేవర శివ, పెద్దమందడి మండల అధ్యక్షులు రమేష్ సాగర్, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షులు నాగరాజు యాదవ్, ఆత్మకూరు మండల ప్రధాన కార్యదర్శి అక్కల మల్లేష్ గౌడ్, అలంపూర్ నియోజకవర్గ అధ్యక్షులు తెలుగు నాగరాజు,పెబ్బేరు గౌడ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మ్యాదరి రాజు, చెలిమిల్ల రామన్ గౌడ్, గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

## మూల్యాంకనం చేసిన ఉపాధ్యాయులకు పారితోషికం చెల్లించాలి పిఆర్టియు అధ్యక్ష కార్యదర్శులు డిమాండ్

మెదక్ (ప్రజాజ్యోతి )

గత సంవత్సరం 10వ తరగతి వార్షిక పరీక్షల మూల్యాంకనం చేసిన ఉపాధ్యాయులకు పారితోషికం వెంటనే చెల్లించాలని మెదక్ జిల్లా పిఆర్టియు అధ్యక్షులు సుంకరి కృష్ణ మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి స్వామ్య నాయక్ లు డిమాండ్ చేశారు. మెదక్ జిల్లా కేంద్రంలో ఆదివారం నాడు మాట్లాడుతూ గత సంవత్సరం 10 వ తరగతి వార్షిక పరీక్షలకు సంబంధించిన మూల్యాంకలానికి ఇంతవరకు పారితోషికం చెల్లించకపోవడం శోచనీయమన్నారు .ఈ సంవత్సరం మళ్లీ 10వ తరగతి పరీక్షలు ప్రారంభం కానుఉన్నాయని, అయినా ఇంతవరకు పారితోషకం చెల్లించకపోవడం ఏమిటని వారు ప్రశ్నించాడు. జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి వెంటనే గత సంవత్సరం 10వ తరగతి మూల్యాంకనం చేసిన ఉపాధ్యాయుల పారితోషకాన్ని వెంటనే విడుదల చేయాలని వారు ఉంటే డిమాండ్ చేశారు.

## మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పార్థివ దేహానికి పూలమాల వేసిన

బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పంజుగుల విట్టల్ రెడ్డి



బషీరాబాద్ మార్చి 09 ప్రజా జ్యోతి

బషీరాబాద్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజరత్నం అనారోగ్యంతో మృతి చెందగా ఇట్టి విషయాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పంజుగుల విట్టల్ రెడ్డి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన విటల్ రెడ్డి, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డి, మునీందర్ రెడ్డి, రంగారెడ్డి, సోమశేఖర్ రెడ్డి, పాండు రంగా రెడ్డి, భీమప్ప బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రనగర్ కాలనీలో సిసి రోడ్డు పనులు



బషీరాబాద్ మార్చి 09 ప్రజా జ్యోతి

బషీరాబాద్ మండల కేంద్రంలో ఇంద్రానగర్ కాలనీలో తాండూరు ఎమ్మెల్యే బుయ్యాన్ని మనోహర్ రెడ్డి సహకారంతో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో ఎమ్మెల్యే నాయకత్వంలో బషీరాబాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్ వెంకటేష్ మహారాజ్, మాజీ జెడ్పిటిసి రాకేష్ మహారాజ్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఏం రోహిత్ మహారాజ్ సహకారంతో ఆదివారం రోజు మాజీ వార్డ్ మెంబర్ సిద్ధార్థ, రాము నాయక్, శేఖర్, రానోజీ రాజేష్, కలిసి సిసి రోడ్ పనులకు టెంకాయ కొట్టి ప్రారంభించడం జరిగింది.

## ప్రణవిని అభినందించిన వికారాబాద్ జిల్లా కలెక్టర్

బషీరాబాద్ మార్చి 09 ప్రజా జ్యోతి



బషీరాబాద్ మండలం మంతటి గ్రామానికి చెందిన తలారి సురేష్ కూతురు ప్రణవిని రాష్ట్ర స్థాయి పరుగు పందెం లో మొదటి స్థానం వచ్చిన సంద ర్భంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భం గా వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో, వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ ఉమాభారతి, తెలంగాణ ప్రభుత్వపరంగా ప్రజెంటేషన్ అందజేసి కంగ్రాట్యులేషన్ చెప్పడం జరిగింది.ఈ కార్య క్రమంలో ప్రముఖ క్రీడాకారిని అర్జున అవార్డు గ్రహీత జ్వాలా గుప్తా పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు. మంతటి గ్రామం లో గ్రామ పెద్దలు గ్రామ యువకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కలిసి ఘనంగా ప్రణవిని శాలువా పువ్వుల మాలతో సన్మానించారు.

## వాహనాలకు తప్పనిసరిగా నెంబర్ ప్లేట్లు వేయించుకోవాలి: హెడ్ కానిస్టేబుల్ బలరాం

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి మార్చ్ 09 (ప్రజా జ్యోతి):



ఆదివారం నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గ కేంద్ర పోలీస్ స్టేషన్లో జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు వాహనాలకు నెంబర్ ప్లేట్ లేనివీ మరియు సరియైన ధ్రువ పత్రాలు లేని వాహనాల పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 15 ద్విచక్ర వాహనాలను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసులు నమోదు చేయడం జరిగిందని హెడ్ కానిస్టేబుల్ బలరాం తెలిపారు. ఈ సందర్భంగా మక్తల్ హెడ్ కానిస్టేబుల్ బలరాం మాట్లాడుతూ వాహనదారులు రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తెలిపారు. అలాగే వాహనాలకు నెంబర్ ప్లేట్ తప్పనిసరిగా వేయించు కోవాలని తెలిపారు. వాహనాలకు నెంబర్ ప్లేట్లు లేకపోవడం వల్ల ఎక్కువ దొంగతనాలు అయ్యే అవకాశం ఉందని తెలిపారు. కావున తప్పని సరిగా నెంబర్ ప్లేట్లు వేయించుకోవాలని వాహనదారులకు సూచించారు. వాహనదారులు వాహనాలకు సరైన పత్రాలు తప్పకుండా కల్గి ఉండాలని తెలిపారు. అలాగే వాహనదారులు కింది ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని అధికారులు తెలిపారు. ఇట్టి వాహనాల తనిఖీలలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాద్వార్ గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి మార్చ్ 09 (ప్రజా జ్యోతి):



మఖ్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి కృషితో నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలంలోని మాద్వార్ గ్రామ పంచాయతి పరిధిలోని ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల ద్వారా ఎస్సీ కాలనికి మంజూరైన 7 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణం పనులను మఖ్తల్ మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్ మాట్లాడుతూ గత పది ఏళ్లలో ఈ గ్రామంలో ఎక్కడ కూడా ఏ కాలనీలలో సిసి రోడ్లు లేని దుస్థితి గత ప్రభుత్వ పాలనలో చూసిందేనని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక 14 నెలలోని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కృషితో మాద్వార్ గ్రామానికి ఇప్పటిదాకా 190 మీటర్ల సీసీ రోడ్ల నిర్మాణం కొరకై 13 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇది ప్రజా ప్రభుత్వం మాద్వార్ గ్రామానికి భవిష్యత్తులో ఇంకా చేయాల్సింది చాలా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కట్టా సురేష్ గుప్తా, కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్ల సత్యనారాయణ,బొంబాయి శంకరప్ప, బుడబోయి బాలు,వడ్ల నరసింహ, మాజీ ఎంపిటిసి సంతోష రెడ్డి, స్థానిక మాజీ వార్డ్ మెంబర్ జి.రామకృష్ణ,ఆర్ఎంపి బాట రాజు ప్యాట సౌరప్ప, ఎర్రం కొల్ల లక్ష్మయ్య, చిన్నూరు హనుమంతు, కర్నె బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ కట్ట మైసమ్మ తల్లి బోనాల జాతరలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ

కుత్బుల్లాపూర్ మార్చ్ 9 (ప్రజా జ్యోతి )



పటాన్ చెరువు నియోజకవర్గం జిన్నారం మండలం గడ్డపోతారంలో శ్రీశ్రీశ్రీ కట్ట మైసమ్మ మరియు రేణుక ఎల్లమ్మ దేవి బోనాల జాతర కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజక వర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ కట్టమైసమ్మ మరియు రేణుక ఎల్లమ్మ దేవి బోనాల జాతర కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం ఎంత సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు పులిగిల్ల ప్రకాష్ చారి, ఎంపీ అశోక్, మాజీ ఉప సర్పంచ్ పెంటేష్ శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యులు నర్సింగ్ రావు, వెంకటేశ్, శంకర్, బాల బాలకృష్ణ, 27వ వార్డు ప్రెసిడెంట్ అమర్ సింగ్, నాయకులు గాలి దయాకర్, శ్రీశైలం, రవి, మరియు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## పౌల్ట్రీలో 10 వేల కోళ్లు మృతి..విషాదం కోళ్ల మృతితో విచారం వ్యక్తం చేసిన రైతు

**– పౌల్ట్రీ రైతును ప్రభుత్వం ఆదుకోవాలి సిపిఎం నాయకులు బర్ల మల్లేష్ యాదవ్**

యాచారం, మార్చి 09 (ప్రజాజ్యోతి):



కోళ్ల పెంపకంతో జీవనోపాధి పొందుతున్న రైతు కోళ్లు ఒక్కసారిగా మృతి చెందడంతో రైతు విచారం వ్యక్తం చేశాడు. మండల పరిధిలోని నానక్ నగర్లో రైతు చల్ల కృష్ణారెడ్డి జీవనోపాధి కోసం పౌల్ట్రీ ఫారాలను ఏర్పాటు చేసుకొని కోళ్ల పెంపకాన్ని చేపట్టాడు. అయితే ఈ క్రమంలో గుర్తు తెలియని వ్యాధి సోకడంతో ఆదివారం ఒక్కసారిగా దాదాపు 10 వేల కోళ్లు ఒక్కసారిగా మృత్యువాత పడ్డాయి. అప్పులెన్నో చేసే డబ్బులు ఎన్నో వెచ్చించి కోళ్ల పెంపకం కొనసాగి స్తున్నామని ఒకసారిగా పెద్ద సంఖ్యలో కోళ్లు మృతి చెందడం విషాదాన్ని మిగిలించిందని రైతు పేర్కొన్నారు. జరిగిన నష్టాన్ని సంబంధిత అధికారులు పరిశీలించి ప్రభుత్వం ద్వారా రైతుకు న్యాయం చేయాలని సిపిఎం నాయకులు బర్ల మల్లేష్, ఇతర రైతులు గ్రామస్తులు కోరారు. చేసేదేమీ లేక రైతు మృతి చెందిన కోళ్లను గుంతలో పూడ్చిపెట్టారు.

## బొడ్రాయి ప్రతిష్ఠాపన ఉత్సవాలకు 50 వేలు ఆర్థిక విరాళం అందజేసిన మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



పరిగి, మార్చి 09 (ప్రజాజ్యోతి):

పరిగి మండలం చిగురాల్ పల్లిలో జరిగే బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొని వారికి 50000/- వేల రూపాయలు విరాళంను మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అందజేసారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ ముకుంద అశోక్, మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్, గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## అణచివేత అధికమైతే తిరుగుబాటు తీవ్రమవుతుంది

**ఎం ఆర్ పి ఎస్,కే టి దొడ్డి ఇన్చార్జ్ గువ్వలదిన్నె జంబయ్య మాదిగ**

గద్వాల మార్చి 09(ప్రజా జ్యోతి ప్రతినిధి):



ఎస్సీ వర్గీకరణకు చట్టభద్ధత రాకముందే గ్రూప్ –1,గ్రూప్ –2,గ్రూప్ –3, హెచ్ డబ్ల్యు ఓ,ఎక్స్ టెన్షన్ ఆఫీసర్స్ మొదలగు ఉద్యోగ ఫలితాలు విడుదల చేయడం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న తీవ్ర అన్యాయమైన చర్య.దీని ద్వారా మాదిగలు మరియు ఉపకులాలకు అలాగే ఎస్సీ వర్గీకరణ కోరుతున్న అన్ని కులాలకు తీవ్ర నష్టం జరుగుతుంది. ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు ఉద్యోగ నియామకాలు చేపట్టమని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ చేయకుండా ఉద్యోగ నియామకాలకు సిద్ధపడటం చేపట్టడం దారుణం. ఉద్యోగ నియామకాల ఫలితాలు వెంటనే నిలిపివేయాలి. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్దత కల్పించిన తరువాతనే అన్నిరకాల ఉద్యోగ ఫలితాలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామని ఎమ్మార్పీఎస్ కేటి దొడ్డి మండల ఇన్చార్జ్ గువ్వలదిన్నె జంబయ్య మాదిగ తెలిపారు.

## దశదినకర్మలో పాల్గొన్న కాంగ్రెస్ కుత్బుల్లాపూర్ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్ మార్చ్ 9(ప్రజా జ్యోతి)

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ తెలంగాణ ఉద్యమ కళాకారుడు దరువు అంజన్న అమ్మ కి.శే.కమ్మరి లలితమ్మ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని చిత్ర పటానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించిన నియోజకావర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, గణేష్, కోలన్ జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భూ సదస్సులో రైతులంతా పాల్గొని జయప్రదం చేయాలి

- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి అంజయ్య
- ఈ నెల 11న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పర్యటన



యాచారం, మార్చి 09 (ప్రజాజ్యోతి):

నిషేధిత జాబితా నుంచి తొలగించిన రైతుల పేర్లను రికార్డుల్లో నమోదు చేసి తద్వారా వారందరికీ రైతు భరోసా రైతు బీమా ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ వర్తింపజేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అంజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫార్మాసిటీ భూబాధితుల రైతుల సమస్యలు తెలుసుకునేందుకు రానున్న సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పర్యటన నేపథ్యంలో కుర్మిద్దలో ఆదివారం ఇంటింటావిస్తృతంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని గ్రీన్ ఫోర్త్ సిటీ పేరుతో బలవంత భూసేకరణ ఆపాలని అన్నారు. రైతులకు 120 గజాల స్థలం బదులు 500 గజాల వరకు పెంచాలని డిమాండ్ చేశారు. వీటన్నిటి నేపథ్యంలో జరగనున్న భూసదస్సును రైతులంతా జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## చదువుతోనే మహిళా సాధికారత.



రాయపోల్ మార్చి 9 ప్రజా జ్యోతి

చదువుతోనే మహిళ సాధికారత సాధ్యమవుతుందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు తప్పేట సుధాకర్, సిద్దిపేట జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ సిందం శశికాంత్‌లు అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సిందం శశికాంత్ ఆధ్వర్యంలో మండల కేంద్రం రాయపోల్ అంబేద్కర్ విగ్రహం వద్ద కేకు కట్ చేసి, స్వీట్లు పంచుకున్నారు. అనంతరం మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సృష్టికి ప్రతి సృష్టినిచ్చి సమాజానికి దిశా నిర్దేశం చేసినవారే మహిళా మూర్తులన్నారు. ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలని అలాగే సమాజంలో గౌరవంగా బ్రతకాలన్నారు. మహిళలందరి ముఖంలో చిరునవ్వు ఉండాలని, మహిళ సాధికారత కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ప్రశాంత్, మండల సెక్రెటరీ ఇంద్రకరణ్,యాదగిరి,రాజు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఆందోజు



అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి 09(ప్రజా జ్యోతి)

ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన ఆందోజు. శ్రీనివాసాచారి ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం గౌరవా ధ్యక్షులు, హస్తినాపురం డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అందోజు సత్యం చారి ఆధ్వర్యంలో ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు ఆందోజు శ్రీనివాస చారి ఆధ్వర్యంలో దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దేవిరెడ్డి సుధీర్ రెడ్డి విశ్వబ్రాహ్మణ సోదరులు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి అందోజు. శ్రీనివాస చారిని అడిగి తెలుసుకుని సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నూతన కమిటీకి ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నాగోజు రామాచారి, గ్రేటర్ హైదరాబాద్ జనరల్ సెక్రెటరీ పర్వతం.శ్రీనివాస్ చారి,ఎల్బీనగర్ నియోజకవర్గం జనరల్ సెక్రెటరీ కొండోజు. వేణుగోపాల చారి, ఉపాధ్యక్షులు దార్ల. శ్రీనివాస్ చారి, కోశాధికారి బొల్లోజు శ్రీనివాసచారి, ప్రచార కార్యదర్శి దార్ల జంగయ్య చారి,సంఘం మహిళ అధ్యక్షురాలు పర్వతం.వాణి తదితరులు పాల్గొన్నారు.

# బుద్ధుని బోధనలు శాంతికి మార్గం బౌద్ధ బిక్కు నాగభూషణం బంతే.




రాయపోల్ /దౌల్తాబాద్ మార్చి 9 ప్రజా జ్యోతి

బుద్ధుడు ప్రవచించిన శాంతి సహనం కరుణ నేటి సమాజానికి ఎంతైనా అవసరమని ప్రముఖ బౌద్ధ ఆధ్యాత్మికవేత్త నాగభూషణం బంతే పేర్కొన్నారు. ఆదివారం దౌల్తాబాద్ మండల పరిధిలోని సూరంపల్లి గ్రామంలో నిర్వహించిన బౌద్ధ సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుద్ధకాంక్షలు అని ప్రపంచం, అసమానతలు లేని సమాజం బుద్ధుని ఆలోచన విధానంతోనే సాధ్యమవుతాయని పేర్కొన్నారు. మారుతున్న ఆధునిక జీవన విధానంలో బుద్ధుని బోధనలు నేటి సమాజానికి బుద్ధుని బోధనలు ఎంతగానో అవసరం ఉన్నాయని అన్నారు. బౌద్ధం ఒక మతం కాదని మానవ విలువలతో, మానవత్వంతో కూడుకొని ఉన్న ఒక జీవన విధానమని పేర్కొన్నారు. ఉరుకులు పరుగుల జీవితములో సాంత్వన కరువైన తరుణంలో బుద్ధుని వాక్కు నేటి సమాజానికి అవసరం ఉందని తెలిపారు. నేటి యువత బుద్ధుని మార్గంలో ప్రయాణించడం ద్వారా మానసిక ప్రశాంతత పొందడానికి అవకాశం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శృతి పూలే ఫౌండేషన్ చైర్మన్ ఉప్పర మల్లేశం, బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి జక్కుల వెంకట్, ప్రముఖ కవి రాచకొండ, ఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వేదాం మౌర్య, నమస్తే తెలంగాణ బ్యూరో రిపోర్టర్ బండారు రాజు, ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్, బుద్ధిష్టి సొసైటీ ఆఫ్ జిల్లా అధ్యక్షులు ఎనగందుల శంకర్, ప్రధాన కార్యదర్శి ముత్యాల నర్సింలు, బిఎస్ఐ జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు సావుల రాజమౌళి, పుట్ట రాజు,తిరుపతి, జర్నలిస్ట్ శంభు లింగం, చెన్న రాజు, మహేందర్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాయపోల్‌లో ఎమ్మార్పీఎస్ డప్పుల ప్రదర్శన.




రాయపోల్ మార్చి 9 ప్రజా జ్యోతి

మండల పరిధి లోని వివిధ గ్రామాల నుండి ఎమ్మార్పీఎస్ నాయకులు డప్పులతో భారీగా తరలివచ్చి మండల కేంద్రం రాయపోల్ లోని సూపర్ మార్కెట్ నుండి అంబేడ్కర్ విగ్రహం వరకు అక్కడి నుండి చాకలి ఐలమ్మ విగ్రహం అక్కడి నుండి తెలంగాణ తల్లి విగ్రహం వరకు అక్కడి నుండి ప్రధాన విధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల అధ్యక్షులు అయ్యగల్ల రవి ఆధ్వర్యం లో ఆదివారం డప్పుల ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుర్ర నర్సింలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షేమిమ్ అక్తర్ కమిషన్ నివేదికలో ఎస్సీ వర్గీకరణ విషయం లో కొన్ని అవకతవకలు జరిగాయని,అవి సరియైన మార్గంలో సవరణలు చేసి మాదిగల జనాభా ప్రాతిపదికన ప్రకారం తొమ్మిది శాతం కాకుండా 11 శాతం రిజర్వేషన్ అమలు చేయాలన్నారు. గ్రూపులుగా కాకుండా ఏ బి సి డి లుగా వర్గీకరిం చాలన్నారు. మాదిగ ఎమ్మెల్యేలకు క్యాబినెట్లో రెండు మంత్రి పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బందారం సంతోష్, ప్రధాన కార్యదర్శి టెంకంపేట నర్సింలు, తాజా మాజీ సర్పంచ్ రామోల్ల స్వామి, చిరంజీవి, మండల కోశాధికారి లక్ష్మణ్, తుడుం నర్సింగరావు, ప్రకాష్, సాయిలు, అయ్యగల్ల రవి, వివిధ గ్రామాల అధ్యక్షులు తుడుం స్వామి, డప్పు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలతో సంబంధం లేకుండా నీటి కష్టాల నుండి రైతులను ఆదుకోవాలి

**– సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్**




చేర్యాల ప్రజాజ్యోతి :

పార్టీ నాయకులతో సంబంధం లేకుండా నీటి కష్టాల నుండి రైతులను ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ అధికారుల ను డిమాండ్ చేశారు. ఆదివారం సీపీఐ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. చేర్యాల ప్రాంత చుట్టూ ఉన్న నాలుగు మండలాలు వాటి గ్రామాలలో సాగు, త్రాగు నీటి ఎద్దడిని తట్టుకోలేక పంటలు, ప్రజలు అల్లాడి పోతున్నారన్నారు. ముందు చూపు లేని పాలకులు, నాయకులు చేసిన అన్యాయమే ఈ పరిస్థితికి కారణ మన్నారు. ఈ ప్రాంతంలో ఒక పార్టీ మరొక పార్టీపై చేయి సాధించడం కోసం నీటి విషయంలో రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. పైకి మాత్రం ఆయా పార్టీలు నీటి కోసం పోరాటాలు చేస్తున్నట్టు రోజుకో ప్రెస్ మీట్ లు పెట్టడం, ఒకరిపై ఒకరు అనుచిత వ్యాఖ్యలు చేసుకుంటూ రాజకీయ లబ్ధి పొందడం తప్ప రైతులకు, ప్రజలకు వీరు చేసింది ఏమీ లేదన్నారు. గత ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసే సిద్దిపేట ప్రాంతాన్ని దోచుకు తిన్నా హరీష్ రావు కమలాయపల్లి, జాలపల్లి నుండి నీటిని ఇన్ని రోజులు ఎత్తుకెళ్లి అత్యవసర పరిస్థితుల్లో రంగనాయకి సాగర్ నుండి వస్తున్న నీళ్లను కమలాయ పల్లి గ్రామానికి తీసుకు వెళు తున్న రైతులపై నంగునూరు రాజకీయ నాయకులను ఉసిగొలిపి దీనికి గొడవలు పెట్టి శునకానందాన్ని పొందుతున్నారని ఎద్దేవా చేశారు. చేర్యాల ప్రాంతం కన్నీటి కారణం హరీష్ రావు, దొంగతనంగా తపస్ పల్లి రిజర్వాయర్ నుండి కాలువలు తవ్వి నీటిని ఎత్తుకెళ్లి రంగనాయక సాగర్ నింపి, తన నియోజకవర్గానికి మాత్రమే అందితే చాలా.. మిగతా ప్రాంతాల రైతులు ఏమై పోయినా పర్వాలేదు అనే ధోరణితో వ్యవహరి స్తున్నారు. చేర్యాల ప్రాంత ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి హరీష్ రావుకు తొత్తుగా వ్యవహరిస్తూ ఈ ప్రాంత రైతులను, ప్రజలను గాలికి వదిలేసి ఈ ప్రాంత పై పగబట్టి అభివృద్ధికి ఆమడ దూరం అవ్వడానికి ప్రధాన కారకుడు అవుతున్నారని విమర్శించారు. ఇలాంటి చర్యలు మళ్లీ పున రావృతం అయితే సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేయక తప్పదని హెచ్చరిస్తూ ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి వెంటనే నీటిని విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో సీపీఐ సిద్దిపేట జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, సిపిఐ చేర్యాల డివిజన్ నాయకులు వలబోజు నర్సింహా చారి, గూడెపు సుదర్శన్, కేసిరెడ్డి బాల్ రెడ్డి చేర్యాల స్వామి దాసు పాల్గొన్నారు.

# హయత్ నగర్‌లో ఘనంగా సంయుక్త హాస్పిటల్ ప్రారంభోత్సవం

అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి09 (ప్రజా జ్యోతి)

హయత్ నగర్ విజయవాడ జాతీయ రహదారి ప్రక్కన పుల్లారెడ్డి స్వీట్స్ ఎదురుగా ఆదివారం సంయుక్త పిల్లల హాస్పిటల్‌ను ఘనంగా ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా కన్సల్టెంట్ పెడియాట్రిషన్ నియో నెటాలజిస్ట్ డాక్టర్ ఎల్. సుశాంత్ ప్రభాత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి కుటుంబ సభ్యులతో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హయత్ నగర్ పరిసర ప్రాంతాల 24 గంటలు ఆధునిక వసతులతో చిన్నారులకు నాణ్యతతో కూడిన మెరుగైన వైద్య సేవలను అందరికీ అందుబాటు ధరల్లో అందించేందుకు హయత్ నగర్‌లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తమ ఆసుపత్రిలో ఆబ్స్ట్రిక్స్ గైన కాలజీ, హై రిస్క్ డెలివరీ, ఇన్ ఫెర్టిలిటీ ట్రీట్మెంట్, డయాగ్నొస్టిక్స్ లాబరేటరీ సర్వీసెస్, అన్ని వేళల అందుబాటులో ఉంటాయని, ఈ అవకాశాన్ని హయత్ నగర్ పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని హయత్నగర్ పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, డాక్టర్ శ్రీనిధి, డాక్టర్ వెంకటేశ్వర రెడ్డి, డాక్టర్ వెంకట్ రెడ్డి, డాక్టర్ శేఖర్ రెడ్డి, డాక్టర్



జ్యోతి, డాక్టర్ మోహన్ రెడ్డి, డాక్టర్ రామిరెడ్డి, డాక్టర్ నాగేశ్వరరావు, రాజకీయ నాయకులు కంచర్ల సత్యనారాయణ రెడ్డి, పెద్ద అంబర్పేట్ కాంగ్రెస్ నాయకులు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆల్కలైన్ అయానైజ్డ్ నీటి ప్రయోజనాల పై అవగాహన

చెవెళ్ల మార్చి 09(ప్రజా జ్యోతి):

చెవెళ్ల పట్టణంలో ఆల్కయోన్ ఇండియా ఆధ్వర్యంలో ఆల్కలైన్ అయానైజ్డ్ నీటి ఆరోగ్య ప్రయోజనాలపై అవగాహన కార్యక్రమాన్ని చెవెళ్ల మండల అధ్యక్షుడు బండారి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆల్కలైన్ అయానైజ్డ్ నీరు శరీరం లోని ఆమ్లత్వాన్ని తగ్గించి, డిటాక్సిఫికేషన్‌ను మెరుగుపరిచే శక్తిని కలిగి ఉందని తెలిపారు. దీని వినియోగం ద్వారా మధుమేహం, అధిక రక్తపోటు, జీర్ణ సమస్యలు, శారీరక అలసట వంటి అనేక ఆరోగ్య సమస్యలకు ఉపశమనం కలుగుతుందని వివరించారు. ఆరోగ్య సంరక్షణ కోసం ఆల్కలైన్ నీటి వినియోగాన్ని ప్రోత్సహించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాదాయం సత్యనారాయణ, ఎరముల శ్రీనివాస్,



ఎద్దుముత్తి శ్రీనివాస్, మంగలి శ్రీను, అలాగే ఆల్కలైన్ నీటి స్థానిక డీలర్ కొజ్జెంకి రవి, నామ్‌దేవ్, ఆనంద్ విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## రామకోటి రామరాజు చేపట్టిన కోటి తలంబ్రాల దీక్ష అమోఘం

**– ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి**

**– కోటి తలంబ్రాల దీక్షలో పాల్గొన్న ఎమ్మెల్సీ దంపతులు**



రాయపోల్ మార్చి 9 ప్రజా జ్యోతి

భద్రాచల సీతారాముల కళ్యానానికి అందించే కోటి తలంబ్రాల దీక్షలో ఆదివారం నాడు ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి దంపతులు పాల్గొని రామనామ స్మరణ చేస్తూ గోటితో వడ్లను వలిచారు. అనంతరం శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు గారికి అందజేసి రామభక్తిని చాటుకున్నారు. అనంతరం ఎమ్మెల్సీ యాదవరెడ్డి మాట్లాడుతూ మా చేతులతో ఓలిచిన ఈ గోటి తలంబ్రాలు భద్రాచల కల్యానానికి వెళ్లడం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి పుణ్య కార్యక్రమంలో మమ్మల్ని కూడా బాగా స్వాములను చేసిన రామకోటి రామరాజు కృషి, పట్టుదల అమోగం అన్నారు. గ్రామ, గ్రామాన లక్షల మంది భక్తులచే ఓలిపించి 250 కిలోల తలంబ్రాలు భద్రాచలం అందించడం అయన రామభక్తికి నిదర్శనం అన్నారు.

## అంబేద్కర్ సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నిక



ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక :

మండల పరిధిలోని దుద్దెడ గ్రామంలో ఉన్న అంబేద్కర్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. అధ్యక్షులుగా కొమ్ము లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా పల్లె రాజశేఖర్, కోశాధికారిగా బాకీ రాజశేఖర్, ఉపాధ్యక్షులుగా పిల్లి అశోక్, కొమ్ము నర్సింలు,సహాయ కార్యదర్శులుగా బాకీ కరుణాకర్, పల్లె సురేష్, క్రీడల కార్యదర్శిగా కాటపాక సంపత్ ప్రచార కార్య దర్శులుగా రోషిలి నాగరాజు చినిగారి రామకృష్ణ సాంస్కృతిక కార్య దర్శిగా పల్లె బాబు కార్యనిర్వాహణాధికారిగా బండమీది గోపాల్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ... సంఘ అభివృద్ధి కొరకు అహర్నిశలు పాటు పడతామని, బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేస్తామ ని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి 200 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం

**-ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ద్వారా వెల్లడి**



**తాండూర్ మార్చ్ 9 ప్రజా జ్యోతి:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ (వై ఐఐ ఆర్ ఎస్) లో భాగంగా తాండూరు నియోజకవర్గానికి మంజూరు చేసిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి ప్రభుత్వం ద్వారా రూ 200 కోట్ల రూపాయలు మంజూరు చేస్తూ ఆర్థిక శాఖ ఆమోదం తెలిపినట్లు స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి క్యాంపు కార్యాలయం ద్వారా ఓ ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రవేశపెట్టిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్ స్కూల్ నిర్మాణానికి నిధులు విడుదల చేయడం సంతోషకరమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తలపెట్టిన ఏ కార్యక్రమమైనా ఆచరణలో పెట్టే కార్యచరణ ఉంటుందన్నారు.

## దుండగుల పన్నాగంలో మేకల దొడ్డి కాళీ

**మేకల విలువ సుమారు 1,50,000 ఉంటుందని రైతు ఆవేదన**



**కేశంపేట మార్చి 9 (ప్రజా జ్యోతి)**

గత నెల క్రితం కేశంపేట మండల కేంద్రంలోని మంచే మల్లేశా మేకలు చోరీకి గురి కావడం అందరికి తెలిసిన విషయమే ఈ విషయం ఆచూకీ తెలియక ముందే కేశంపేట మండల పరిధిలోని కాకునూరు గ్రామ నికి చెందిన కర్రోళ్ల లాలయ్య కు సంబంధించిన పది మేకలను శనివారం రాత్రి సమయంలో రైతు లాలయ్య నిద్రిస్తున్న సమయంలో అతని ఇంటి ముందున్న మేకల దొడ్డిలో నుండి గుర్తుతెలియని దుండగులు పది మేకలను అపహరించుక పోయినట్టు మేకల యజమాని లాలయ్య తెలిపారు 10 మేకల విలువ సుమారు 1,50,000ఉంటుందని రోధిస్తున్నాడు దుండగులు రాత్రి వేళ కారులో వేసుకొని పరారైనట్లు తెలిపారు ఇట్టి విషయమై కేశంపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు నష్టపోయిన లాలయ్యను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు

# రాందేవ్ రావు అస్పత్రిలో జర్నలిస్ట్‌లకు మెగా వైద్య శిబిరం






**- జర్నలిస్టుల కుటుంబాలకు ఆరోగ్య రక్షణ అభినందనీయం**

**- కితబు నిచ్చిన ఎమ్మెల్యే లు అరికేపూడి గాంధీ, మాధవరం కృష్ణారావు**

**- జర్నలిస్టుల పక్షాన కృతజ్ఞతలు తెలిపిన టియుడబ్ల్యూజె అధ్యక్షులు విరహత్ అలీ**

**కూకట్ పల్లి, మార్చి 09 (ప్రజా జ్యోతి) :**

కూకట్‌పల్లిలోని రాందేవ్ రావు ఆసుపత్రిలో విలేకరులకు వారి కుటుంబ సభ్యులకు ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరికేపూడి గాంధీ, కూకట్ పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, బీజేపీ కూకట్ పల్లి ఇంచార్జి మాధవరం కాంతారావు, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె. విరహత్ అలీ, జనసేన కూకట్ పల్లి ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమా కుమార్‌లు వివిధ విభాగాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం ఉరుకులు పరుగులతో ఉండే జర్నలిస్టులు, వారి కుటుంబాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోని వైద్య పరీక్షలు చేయించడం అభినందనీయమని అన్నారు. రాందేవ్ రావు అస్పత్రి నిర్వాహకులు చేపట్టిన కార్యక్రమం ఎంతో స్ఫూర్తి దాయకమన్నారు. జర్నలిస్టులు సమాజ భద్రత కోసమే పనిచేస్తే విలేకరుల ఆరోగ్యాల కోసమే రాందేవ్ రావు అస్పత్రి విలేకరుల కోసం పాటుపడుతుందన్నారు. క్యాంపులో జరుగుతున్న పరీక్షల గురించి ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ కమలాకర్, సీఈఓ డాక్టర్ యోబు లు వివరించారు. ఈ సందర్భంగా వివిధ రక్త పరీక్షలు, కిడ్నీ, గుండె, లివర్, షుగర్, ఎముకల పరీక్షలతో పాటు డైబెటిక్ నీరోపతీ, ఫుట్ హెల్త్ కేర్ పొడియటరీ, ఎముకల సాంద్రత, కళ్ల, డెంటల్ పరీక్షలు చేశారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో సుమారు 300 మంది పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు.పరీక్షల అనంతరం వివిధ విభాగలకు చెందిన వైద్య నిపుణులు పరిశీలించి తగిన సలహాలు సూచనలు చేశారు. కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావ్ పరిశీలించారు. ఈ క్యాంపు లో విక్రందేవ్ రావు , మీరా రావ్ , ప్రశాంత్ రెడ్డి, అపర్ణ రావ్ లు పర్యవేక్షణ చేశారు. శిభిరాన్ని ప్రముఖ రేఖి థెరపీ గ్రాండ్ మాస్టర్ లక్ష్మి కమలాకర్ క్యాంపుని పరిశీలించి, ఆసుపత్రి అందిస్తున్న సేవలను కొనియాడారు. కార్యక్రమం లో టియుడబ్ల్యూజె మేడ్చెల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు, కార్యదర్శి వెంకట్ రామ్ రెడ్డి, కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎం ఏ కరీం, జర్నలిస్ట్‌లు నవీన్ రెడ్డి, మాణిక్య రెడ్డి, నాగరాజు, రాహుల్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళ హక్కులు బాధ్యతలు రక్షణ పై డిగ్రీ విద్యార్థి నీల ర్యాలీ నెహ్రూ యువ కేంద్రం








**- రామాయంపేట యువజ్యోతి స్పోర్ట్స్ అండ్ యూత్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ కార్యక్రమాలు**

**- 60 మంది విద్యార్థినిలు ప్లే కార్డ్స్ బ్యానర్లతో పట్టణంలో నినాదాలతో ర్యాలీ**

**- మహిళలే మానవజాతికి పట్టుకొమ్మలు స్పోర్ట్స్ క్లబ్ కోఆర్డినేటర్ సత్యనారాయణ**

**రామాయంపేట మార్చి 9 ప్రజా జ్యోతి**

మహిళలే మానవజాతికి పట్టుకొమ్మలని పునాదులని ఆడపిల్లలను కాపాడుకోవాలని మహిళలకు రక్షణ ఇవ్వాలని రామాయం పేట యువ జ్యోతి స్పోర్ట్స్ క్లబ్ కోఆర్డినేటర్ సత్యనారాయణ అన్నారు యువ కేంద్రం సిద్దిపేట వారి ఆదేశాలతో కేంద్ర యువజన సర్వీసులు ఉపాధి క్రీడలు అవగాహన శాఖ వారి తరపున స్థానిక రామాయంపేట యువజ్యోతి స్పోర్ట్స్ అండ్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో యువభారత్ యువ ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా మహిళ దినోత్సవ సందర్భంగా మహిళల హక్కులు రక్షణ అవగాహన స్ఫూర్తి కోసం ఆదివారం ర్యాలీ నిర్వహణ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ కు చెందిన డిగ్రీ కాలేజ్ విద్యార్థినీలు 60 మంది పాల్గొన్నారు రామాయం పేట మెదక్ రోడ్‌లోని అంబేద్కర్ విగ్రహం నుండి ర్యాలీగా కొనసాగి 44 రహదారి పై మహిళలను రక్షించాలి బాలికలను కాపాడాలి మహిళా హక్కులను ప్రోత్సహించాలని నినాదాలు చేశారు ప్లే కార్డ్స్ జాతీయ జెండాలతో సోషల్ వెల్ఫేర్ కాలేజీ వరకు ర్యాలీ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల పిడి స్పందన యువజ్యోతి స్పోర్ట్స్ అండ్ యూత్ క్లబ్ సభ్యులు కుస్తీ అభిరామ్ నితిన్ భాను ప్రసాద్ భానుదాస్ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి చేస్తాం అండగా ఉంటాం చల్లా నరసింహారెడ్డి కాంగ్రెస్ అధ్యక్షులు

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి

ఆదివారంనాడు జరిగినటువంటి వివిధ కాలనీవాసుల సమావేశం జిల్లెల్లగూడలోని వంగ శంకరమ్మ గార్డెన్ గాయత్రి నగర్ ఎక్స్ రోడ్ జిల్లెల్లగూడ ఉదయం నుండి సభా కార్యక్రమం నిర్వహించారు ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి చల్లా నరసింహారెడ్డి మాట్లాడుతూ సాధ్యమైనంత త్వరలో పన్నుల భారం పెరగకుండా చూస్తామని అభివృద్ధికి బాటగా నిలుస్తామని కాలనీలో చేసిన అభివృద్ధి కాలనీవాసులు మర్చిపోకూడదని ఈ సందర్భంగా అన్నారు రాజకీయ నాయకులు వస్తూ ఉంటారు పోతూ ఉంటారు కానీ చేసిన అభివృద్ధి ఎప్పటికీ చిరస్థాయిగా మిగిలిపోతుందని రేపటి భవిష్యత్తు తరాలకి ఉపయోగపడేలా కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికీ ముందుంటుందని ఈ సందర్భంగా అన్నారు అలాగే వెల్ఫేర్ అసోసియేషన్స్ అధ్యక్షులు ఎన్ చంద్రశేఖర్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర ఆంజనేయులు జనరల్ సెక్రెటరీ వంటేరు నరసింహారెడ్డి మాట్లాడుతూ ఈ కాలనీలో ఉండే సమస్యల పైన ఎప్పటికీ అప్పుడు స్పందిస్తూ వాటి అభివృద్ధి కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కాలనీలో సమస్యలు పరిష్కరించడమే నా ముఖ్య ఉద్దేశమని తెలియజేశారు మా కాలనీలో పన్నుల వసూళ్లను తగ్గించాలి మిగతా జిహెచ్ఎంసి లో తక్కువ పన్ను శాతం ఉంది మా కాలనీలలో



టాక్సీలు ఎక్కువగా వసూలు చేస్తున్నారు ఇంటి పనుల భారాన్ని తగ్గించాలని మేము డిమాండ్ చేస్తున్నాం గతంలో సబితా ఇంద్రా రెడ్డి కూడా హామీఇచ్చారు వారి సహకారం మాకు ఎల్లవేళలా ఉంటుందని తెలియజేస్తున్నాము ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి జనరల్ సెక్రెటరీవంటేరు నరసింహారెడ్డి ఆంజనేయులు మల్లారెడ్డి ప్రేమ్చందర్ రెడ్డి శివానందం సుదర్శన్ రెడ్డి శ్రావణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ప్రశంసలతో పదవీ విరమణ 41 ఏళ్లు- 43 సేవా పతకాలు





శామీర్ పేట్, మార్చి 09,(ప్రజాజ్యోతి)

పోలీస్ శాఖలో కానిస్టేబుల్ స్థాయి నుంచి హెడ్ కానిస్టేబుల్,ఏఎస్సై, ఎస్సైగా 41 ఏళ్లపాటు సర్వీస్ అందించి 43 సేవా పతకాలు, ప్రశంసలతో పదవీ విరమణ పొందించిన ఎస్సై మద్దూరి వీర స్వామి గౌడ్ ను తూంకుంట పురపాలికలోని దేవరయాంజాల్ లో పోలీసులు, ఆ గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు ఆదివారం ఘనంగా సన్మానించి సేవలను ప్రశంసించారు. శామీర్పేట మండలం దేవరయాంజాల గ్రామానికి చెందిన మద్దూరి వీర స్వామి గౌడ్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లాతోపాటు మేడ్చల్-మల్కాజిగిరి, హైదరాబాద్ జిల్లాలోని పలు ఠాణాల్లో 1984-2025 మధ్య 41 ఏళ్ల పాటు కాని స్టేబుల్గా విధులు నిర్వహించారు. విధి నిర్వహణలో హెడ్కానిస్టేబుల్, ఏఎస్సై, ఎస్సైగా పదోన్నతులు పొందుతూ బొల్లారం సబ్-ఇన్స్పెక్టర్గా రెండేళ్ల పాటు సేవలు అందించి గత నెల 28న పదవీ విమరణ పొందారు. సర్వీస్లో కేంద్ర ప్రభుత్వం సేవా మెడల్ తోపాటు 24 నగదు పురస్కారాలు, 10 ప్రశంస పత్రాలను అందుకుంటు ఉన్నతాధికారుల మన్ననలు పొందారు. ఈసందర్భంగా దేవరయాంజాల్ గ్రామంలో జరిగిన పదవీ విరమణ సమావేశంలో వీరస్వామిగౌడ్-లక్ష్మి దంపతులను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను అందించారు. ఈకార్యక్రమంలో జిల్లా రీజనల్ ట్రాన్స్పోర్టు అథారిటీ సభ్యుడు, తూంకుంట మున్సిపాలిటి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిమిడి జైపాల్ రెడ్డి,శామీర్ పేట్ మండల మాజీ ఎంపీపీ నాలిక యాదగిరి, మాజీ సర్పంచులు ఇటబోయిన శ్రీనివాస్ ముదిరాజ్, శ్రీసీతారామచంద్రస్వామి ఆలయ కమిటీ మాజీ సభ్యుడు నర్సింహారెడ్డి, శామీర్ పేట్ కట్టమైసమ్మ దేవాలయ కమిటీ చైర్మన్ బండి శ్రీరాములుగౌడ్, డాక్టర్ రాధాకృష్ణ, తెదేపా జిల్లా నాయకులు రఘువీర్ గౌడ్ తదితరులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సొరంగం సాయక చర్యల్లో పురోగతి

**- సొరంగంలోకి బెల్జియం వాయిస్ జాతికి చెందిన, రెండు కుక్కలు**

**- 150 మంది కార్మికులతో రిస్క్ ఆపరేషన్**

**- విపత్తు నిర్వహణ ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్**

నాగర్ కర్నూల్ మార్చ్ 9( ప్రజా జ్యోతి ప్రతినిధి)

ఎస్ ఎల్ వి సి టన్నల్ సంఘటనపై, బెల్జియం డాగ్స్ తో సహాయక చర్యలు చేపట్టడం ద్వారా పురోగతి సాధించినట్లు, రాష్ట్ర విపత్తు నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం ఎస్ ఎల్ వి సి సంఘటన జరిగి నేటికీ 16 రోజులకు చేరుకుందని తద్వారా రాష్ట్ర కేంద్ర విపత్తు నిర్వహణ సంస్థలు ఎన్డీఆర్, ఐ డాగ్ స్క్వాడ్ అన్ని ఏజెన్సీల ప్రతినిధులతో ముఖ్యమంత్రి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు గల్లంతయిన కార్మికుల కోసం సహాయక చర్యలను ముమ్మారం చేశామని ఉన్నతాధికారులు వివరించారు. కాగా నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్, ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, జె పి ఇంజనీరింగ్ సమస్త ప్రతినిధి



ప్రవీణ్ సింగ్తో కలిసి సొరంగం వద్ద పరిస్థితిపై మరోసారి సమీక్షించారు. అదేవిధంగా సొరంగంలో కేరళ నుంచి రప్పించిన బెల్జియం నేలో నైస్ జాతికి చెందిన రెండు శునకాలతోపాటు 157 మంది కార్మికులు రెస్కు నిష్టాతులతో కూడిన బృందం లోపల ఆదివారం ఆపరేషన్కి వెళ్ళాయని సహాయక చర్యల్లో పురోగతి ఉండవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రమాద ఘటం వద్ద నీరు విడుదలను దాటుకొని ముందుకు వెళ్లేందుకు దుంగలను సైతం ఏర్పాటు చేశామని ఉన్నత అధికారులు వ్యాఖ్యానించారు.

## ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపనలు



జడ్చర్ల మార్చి (ప్రజాజ్యోతి)

నియోజకవర్గంలోని నవాబుపేట మండల పరిధిలోని దేపల్లె గ్రామంలో ఆదివారం ఇందిరమ్మ ఇళ్లకు అధికారులు,దప్రజాప్రతినిధులు శంకుస్థాపనలు చేశారు. గ్రామాన్ని మోడల్ విలేజిగా ఎంపిక చేసి 100 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసినందున ఇళ్ల నిర్మాణానికి ఎంపీడీవో జయరాం నాయక్ మార్కెట్ కమిటీ చైర్మన్ హరలింగం, మైసమ్మ దేవ స్థానం పాలకవర్గ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి తదితరులు శంకుస్థాపనలు చేశారు.

## వైభవంగా నల్ల పోచమ్మకు బోనాలు పాల్గొన్న అధ్యక్షులు మల్లేష్ గౌడ్



కొల్చారం (ప్రజాజ్యోతి)

అంగరంగ వైభవంగా నల్ల పోచమ్మకు బోనాలను ఆదివారం సమర్పించారు. మండల పరిధిలోని సంగాయిపేట గ్రామం లో నిర్వహించిన నల్ల పోచమ్మ బోనాల ఊరేగింపులో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశం గౌడ్ పాల్గొని అమ్మ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్బంగా మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ ఆదిశక్తి పరాశక్తి అయినటువంటి నల్ల పోచమ్మ మాత ఆశీస్సులతో గ్రామము మండలం పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు. నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ ఉత్సవంలో మండల వైస్ మాజీ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆగం గౌడ్,చిన్న గణపురం మాజీ సర్పంచ్ లక్ష్మీపతి, గ్రామ శాఖ అధ్యక్షులు గజబైన అశోక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లి చందు, నాయకులు నవాజ్ రెడ్డి,వంగాల వెంకటరామిరెడ్డి,మాజీ యూత్ అధ్యక్షులు దర్జీ రాజు, రాంపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు జంగిటి నాగరాజు,కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సింలు,పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## మంత్రి కోమటి రెడ్డిని కలిసిన డివీఆర్,ఆగిరెడ్డి



చేవెళ్ల మార్చి 09(ప్రజా జ్యోతి):

తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని ఆదివారం చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు బండారి ఆగిరెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.

## మహిళలు ఆర్థిక అభివృద్ధి చెందినప్పుడే సమాజంలో గౌరవం



రాయపోల్ /దౌల్తాబాద్ మార్చి 9 ప్రజా జ్యోతి

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించినప్పుడే సమాజంలో గౌరవం పొందుతారని ఏఆర్డిఓ జిల్లా ఇంచార్జ్ రజిని పేర్కొన్నారు. ఆదివారం దౌల్తాబాద్ మండల పరిధిలోని మల్లేశం పల్లి గ్రామంలో ఏఆర్డిఓ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళల కు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో నైపుణ్యం సాధించుకొని ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి దారులను వెతుక్కోవాలని సూచించారు. అంగన్వాడి నుండి అంతరిక్షం దాకా మహిళలు అనేక అద్భుత విజయాలు సాధిస్తున్నారని, వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. నైపుణ్య శిక్షణ లేక గ్రామీణ ప్రాంతాలలో మహిళలు ఉపాధిలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అలాంటి వారి ఇబ్బందులు తీర్చడానికే సంస్థ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని ఇస్తున్నామని తెలిపారు. దీనిని గ్రామీణ ప్రాంత మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి రాజు రెడ్డి, పలువురు నాయకులు మహిళ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ..శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం లో డిసిసి ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్



చిన్నకోడూర్, మార్చి 9 ( ప్రజా జ్యోతి):

మండల పరిధి మాచాపూర్ గ్రామంలోని యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీ .శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవంలో ముఖ్యఅతిథిగా డిసిసి ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామివారిని దర్శనం చేసుకొని . మల్లికార్జున స్వామి ఆశీర్వాదాలు ఎల్లవేళలా ఉండాలని కొనియాడారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు మీసం మల్లయ్య, వీరబోయిన కొమరయ్య ,మేకల, శ్రీనివాస్ మేకల మల్లేష్, భూపతి ,రవి ,ఐలయ్య ,పాపయ్య , తీర బోయిన కొమరయ్య ,స్వామి, మామిడి ,మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, నర్సయ్య, ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్కంఠగా సాగిన మహిళ వైద్యుల క్రికెట్ లీగ్

**- టైటిల్ కైవసం చేసుకున్న రూబీ రెబెల్స్**

హైదరాబాద్ మార్చ్ 09 ( ప్రజా జ్యోతి )

డాక్టర్ నారీ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళా వైద్యుల క్రికెట్ లీగ్ సీజన్ 3 అదివారం జింఖానా గ్రౌండ్‌లో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ క్రికెట్ లీగ్‌లో మొత్తం నాలుగు జట్లు పాల్గొనగా ఇందులో మూడు జట్లు డాక్టర్లు కాగా, ఒక జట్లు మహిళ పోలీస్ టీమ్‌పాల్గొంది. ఉత్కంఠగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో Ruby Rebels టీం టైటిల్ కైవసం చేసుకుంది. మల్లారెడ్డి విద్యాసంస్థల వైస్ చైర్మన్ ప్రీతి రెడ్డి, నారీ ఛారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ డా. కీర్తన మెమెంటోస్ అందజేశారు.

# మద్దూర్ మండలంలో అడుగంటుతున్న భూగర్భ జలాలు

**-ఎండుతున్న పంటలు,కన్నీరు పెడుతున్న రైతన్నలు**

**- ఎండిన పంటను పశువుల మేతకు వదిలిన రైతు**

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి మార్చి09:



నారాయణపేట జిల్లా మద్దూరు మండలంలోని వివిధ గ్రామాల్లో రోజు రోజుకు ఎండలు ముదురుతుండడంతో భూగర్భ జలాలు అడుగంటు తున్నాయి. దీనికి తోడు కరెంట్ కోతలు సైతం వేధిస్తుం డడంతో పంటలకు సాగునీరు అందక రైతులు అవస్థలు పడుతున్నారు.మద్దూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో వందలాది ఎకరాల్లో వరి పంటలు సాగు చేయగా ప్రస్తుతం బోరులో నీరు ఇంకిపోవడంతో పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొంది. మద్దూర్ మండలంలోని నాగంపల్లి గ్రామంలో రైతు పి.వెంకట్రాములు రెండు ఎకరాల్లో వరి పంటను సాగు చేశాడు. అయితే బోరులో నీటిమట్టం తగ్గడంతో వరి పంట పూర్తిగా ఎండిపోయింది. ఎండిపోవడంతో చేసేది ఏమి లేక పశువుల మేతకు వదిలిపెట్టాడు. ఇదే పరిస్థితి చాలా గ్రామంలో చాలా మంది రైతులు పరిస్థితి. ప్రభుత్వం ఆదుకోవాలి రైతు ఆవేదన రైతు పి.వెంకటరాములు రెండు ఎకరాల్లో వరి పంటను సాగు చేశారు.కానీ బోరులో నీరు లేకపోవడంతో పంటలు పూర్తిగా ఎండిపోయాయి.దీంతో పెట్టుబడికి తెచ్చిన అప్పులు ఎలా తీర్చాలో అర్థం కావడం లేదని రైతు ఆవేదన వ్యక్తం చెందారు. ప్రభుత్వం ఎండిపోయిన పంటలను అధికారులు పరిశీలించి నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని రైతు కోరారు.

# విద్యార్థులకు పౌష్టిక భోజనం వడ్డించాలి కొత్త మెనూ, పాత మెనూ అంటూ వాడేండ్ల కాలాక్షేపం

**- ఉమ్మడి జిల్లా విద్యార్థి సేన అధ్యక్షుడు ఎడ్ల మారుతి**

నాగర్ కర్నూల్ మార్చ్ 9( ప్రజా జ్యోతి ప్రతినిధి)



విద్యార్థులకు వసతి గృహాల్లో నాణ్యత మైన పౌష్టికాహారం వడ్డించాలని, వార్డెన్లు కొత్త మెనూ పాత మెనూ అంటూ కాలం వెళ్లదీస్తున్నారు విద్యార్థి సేన ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎడ్ల మారుతి విమర్శించారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో ఆదివారం పలు హాస్టెల్స్ ను సందర్శించిన విద్యార్థి సేన బృందం విద్యార్తుల సమస్యలను అడిగి తెలుసుకున్నాని విద్యార్థులు అనేక విధాలుగా ఇబ్బందులు పడుతు న్నారనీ విద్యార్థి సేన ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు ఎడ్ల మారుతీ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మారుతి మాట్లాడు తూ విద్యార్థులకు ప్రభుత్వం నిర్ణయించిన మిను ప్రకారం భోజనం పెట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని హాస్టెల్స్ లలో మెనూ ఒకటుందని అక్కడ భోజనాలు వేరే ఉన్నాయని తెలిపారు.వసతి గృహాల లో జరిగే అవినీతిని ఆపే ప్రయత్నం చెయ్యాలని ప్రజా ప్రతినిదులను డిమాండ్ చేసారు. విద్యార్థుల కడుపు కొట్టి తమ ఆస్తులు పెంచుకు ంటున్న అవితిని అధికారులను గుర్తించాలని విజప్తి చేసారు. జిల్లా అధికారులు మరియు వసతి గృహాలకు ఇన్ చార్జ్ గా ఉన్నటువంటి వివిద అధికారులు ఎప్పటికప్పుడు సందర్శించి సమస్యల పరిష్కారం పైన దృష్టి పెట్టాలని డిమాండ్ చేసారు. ఒకొక్కరికీ రెండు మూడు వసతి గృహాలను అప్పగించడం వలన విద్యార్థులు తీవ్రంగా నష్టపోయు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఒక్కరికీ ఒకే హాస్టెల్ అనే విధానం అమలు చేసి విద్యార్థుల సమస్యలను గుర్తించి పరిష్కరించాలనీ కోరారు. కొన్ని వసతి గృహాలలో ప్రభుత్వం నుంచి విద్యార్థులకు ఇప్పటి వరకు ఇవ్వాల్సిన కాస్మొటిక్ చార్జెస్ సమయానికి ఇవ్వ లేదనీ ఆవేదన తెలిపారు. బడుగు బలహీన వర్గాల విద్యార్థుల సమస్యల పరిష్కారం పైన విద్యార్థి సేన పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉందని స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సేన నాయకులు విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# యెన్కెపల్లిలో ముస్తాబు అయినా ఎల్లమ్మ తల్లి అమ్మవారి ఆలయం

**- ఎల్లమ్మ తల్లి గుడి దాత ఎల్గని మహేష్ గౌడ్ తన సొంత డబ్బులతో గుడిని ప్రారంభించారు**

**- యెన్కెపల్లి గ్రామస్తులు రాజకీయ నాయకులు ప్రశంసలతోఎల్గని మహేష్ గౌడ్ ని కొనియాడారు**

**- రేపటినుండి మూడు రోజులు ప్రత్యేక పూజలు యాగాలు అన్న ప్రసాదాలు**

**- డబ్బులు అందరి దగ్గర ఉంటాయి సహాయం చేసే గుణం కొందరికి మాత్రమే ఉంటది**

యెన్కెపల్లి మార్చ్ 09 ( ప్రజా జ్యోతి )



మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి గ్రామంలో శ్రీ ఎల్లమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో, మార్చ్ 10వ తేదీ నుండి 12 వరకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు, సోమవారం నుండి బుధవారం వరకి ఎల్లమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు, ఎల్గని మహేష్ గౌడ్ తెలిపారు, సోమవారం ఉదయం నుండి మంగళ వాద్య సేవ, వేద పారాయణం, గణపతి పూజ, గోపూజ కార్యక్రమాలు ఉంటాయి, అని మహేష్ గౌడ్ తెలిపారు, మంగళవారం మంగళవాద్య సేవ, వేద పారాయణం, గోపూజ, దేవత పూజలు, మూల మంత్ర హోమాలు, శ్రీ చండీ పారాయణం, చండీ హోమం, ధన్యాధివాసం, ఫలదివాసం, పుష్పదివాసం, హారతి, కార్యక్రమాలు, బుధవారం, విగ్రహ ప్రతిష్ట, ధ్వజ స్తంభ ప్రతిష్టా, అష్ట బంధనం, ప్రాణ ప్రతిష్టా, అలంకార సేవ, ఈ మూడు రోజులు యెన్కెపల్లి ఎల్లమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలకు ప్రతి ఒక్కరూ పూజలో పాల్గొనాలని, ఆయన ఎల్గని మహేష్ గౌడ్ కోరారు,

# సికింద్లాపూర్ దేవస్థానంలో స్నానం గుండంలో పడి బాలుడు మృతి

**– దేవస్థానం పాలకవర్గం నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందంటున్న మృతుని బంధువులు**

శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చ్ 09:

మెదక్ జిల్లా శివ్వంపేట మండలం సికింద్లాపూర్ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం జాతర మహోత్సవాలు ప్రతి ఆదివారం జరుగు తుంటాయి. తెలంగాణ ప్రాంతంలోని పలు జిల్లాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శించుకుంటారు. ఈ దేవస్థానం సికింద్లాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని అటవీ ప్రాంతం లో ఉంటుంది .పెద్ద ఎత్తున వస్తున్న భక్తులందరూ దర్శనం అనంతరం ,ఈ అటవీ ప్రాంతంలో వంటావార్పు చేసుకుని వనభోజనాలు కూడా చేస్తుంటారు, ఇదిలా ఉండగా ఆదివారం నాడు హైదరాబాద్ నగర శివారులోని శామీర్పేట బాలాజీ నగర్ ప్రాంతానికి చెందిన కరుణాకర్ 14 అనే బాలుడు కుటుంబం బంధుమిత్రులతో కలిసి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దర్శనానికి వచ్చారు,దర్శనం అనంతరం దేవస్థానం ఎదురుగా ఉన్న స్నానం గుండంలోకి దిగుతుండగా కాలుజారి నీటిలో మునిగి కొద్దిసేపటికి శవమై కనిపించాడు. ఈ సంఘటన జరగగానే దేవస్థానం సిబ్బంది శివ్వంపేట పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అంబులెన్స్లో బాలుడి మృతి దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నర్సాపూర్ ప్రభుత్వ



ఆసుపత్రికి తరలించారు. దేవస్థానం సిబ్బంది నిర్లక్ష్యమే ఈ ఘటనకు కారణమా.ఈ ఘటనకు దేవస్థానం పాలకమండలి సిబ్బంది నిర్లక్ష్యమే కారణమని మృతిని బంధువులు ఆరోపిస్తున్నారు. ఈ సందర్భంగా ఈ ఘటనపై సికింద్లాపూర్ గ్రామస్తులు ఏనుగు నరసింహారెడ్డి,జాన మల్లేష్, నీరుడు శేఖర్, గంగిరెడ్డి వీరారెడ్డి,మాట్లాడుతూ దేవస్థానానికి ఆదాయం వస్తున్న భక్తులకు సరైన సౌకర్యాలు కల్పించకపోవడం వల్లనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని వారు అంటున్నారు.వెంటనే అధికార యంత్రాంగం స్పందించి సికింద్లాపూర్ దేవస్థానం పాలకమండలి సిబ్బంది నిర్లక్ష్యంపై విచారణ జరపాలన్నారు.

# ఆరెకటికే బహిరంగ సభను విజయవంతం చేయాలి

**– దక్షిణ భారత కటిక సంఘం కోశాధికారి మండి కారి బాలాజీ**

నాగర్ కర్నూల్ మార్చ్ 9 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

ఈ నెల 11న హైదరాబాద్లో ఏర్పాటు చేస్తున్న ఆర్యకటికే బహిరంగ సభను పార్టీలకు అతీతంగా వచ్చేసి సభను విజయవంతం చేయాలని మండికారి బాలాజీ పేర్కొన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న నేతలంతా ఒక తాటిపైకి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సభకు వచ్చేస్తున్న మంత్రివర్యులు నిజాయితీగా ఆరె కటికలను లబ్ది చేర్చే విధంగా హామీలు ఇచ్చిన నెరవేర్చే విధంగా అలాంటి హామీలు ఇవ్వాలని ఆయన కోరారు. భారతదేశానికి 78 సంవత్సరాలు కావస్తున్న అప్పటినుండి నేటి వరకు ఉమ్మడి తెలుగు రాష్ట్రాలైన ఆంధ్ర తెలంగాణ రాష్ట్ర చట్టసభలలో ఆరే కటికలు పాదం మోపలేదని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. గతంలో నల్గొండ పాలమూరు బహిరంగ సభలలో ఆర్య కటికలను అన్ని రంగాల్లో న్యాయం చేస్తామని విస్మరించి మోసం చేశారని బాలాజీ ఆరోపించారు. ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలపై ఎన్నో పర్యాయాలు ఉద్యమాలు కూడా చేశామని చివరికి ప్రగతిభవన్లో మాటిచ్చి కూడా నెరవేర్చలేదని ఆయన దయబట్టారు. ఇప్పుడున్న మంత్రులు ఆరే కటికలను బీసీడీ నుంచి బీసీఏ లోకి మారుస్తామని చెప్పి ఆ మాటను కూడా ఈ ప్రభుత్వం నిలబెట్టుకోలేదని బాలాజీ విమర్శించారు. కాగా దేశంలో మెజార్టీ రాష్ట్రాలలో ఆర్య కటికలు ఎస్సీలలో ఉండటం వల్ల రాజకీయంగా లబ్ది పొందడంతో పాటు ఆర్థికంగా ఎదగడంతో పాటు సామాజికంగా విద్యలో కూడా అగ్రభాగాన నిలబడడం జరిగిందని ఆయన వ్యాఖ్యానించారు. కానీ ఇక్కడ ఆరె కటికలు బీసీడీలో ఉన్నందున అన్ని రంగాల్లో వెనుకబడిపోయారని ఇది ముమ్మాటికి ప్రభుత్వం అలసత్వం



వల్లే, తెలంగాణ రాష్ట్ర ఆరె కటికలు అన్ని రంగాల్లో వెనుకంజలో ఉన్నారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా పాలనలో నైనా అనేక రంగాల్లో అనేక ఇబ్బందుల్లో గోసపడుతున్న ఆరెకటికలను ముఖ్యమంత్రితో మాట్లాడి సమస్యలు పరిష్కరించే దిశగా అందరూ ఒక తాటిపైకి వచ్చి, ముఖ్యమంత్రి ఆరే కటీలకు హామీ ఇచ్చే విధంగా ప్రయత్నాలు కొనసాగించాలని కోరారు. ఆరె కటికల డిమాండ్ వెంటనే పరిష్కరించి ప్రత్యేకంగా ఆరెకటికెలను ఆదుకునే విధంగా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా సమాజంలో ఆర్థికంగా ఎంతో వెనకబడి ఉన్న ఆరెకటికలను రాజ్యసభ శాసనమండలికి పంపాలని ఆయన ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఏ ప్రభుత్వాలు వచ్చిన ఆరెకటికెలకు బ్రతుకుల్లో మార్పు న్యాయం జరగడం లేదని తద్వారా ఈ బహిరంగ సభకు పార్టీలకు అధికంగా సభకు వచ్చి విజయవంతం చేయాలని ఆరే కటికే జాతీయ నాయకుడు మండికారి బాలాజీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజారాం రఘు చౌదరీలు తదితరులు పాల్గొన్నారు.

# బ్రేక్స్ ఇండియా రెవియా యూ టీటీఓ ఆయిల్ ప్రారంభం

ముషీరాబాద్, మార్చి 09 (ప్రజా జ్యోతి) :

ట్రాక్టర్ వెట్ బ్రేక్ సిస్టమ్స్ కోసం ప్రముఖ ఒరిజినల్ ఎక్విప్మెంట్ తయారీదారు(ఓఈయమ్) బ్రేక్స్ ఇండియా(టివిఎస్ఎఫ్ గ్రూపులో భాగం) రెవియా యుటిటిఓ(యూనివర్సల్ ట్రాక్టర్ ట్రాన్స్మిషన్ ఆయిల్) ప్రారంభించడంతో ట్రాక్టర్ ఆయిల్ మార్కెట్లోకి ప్రవేశించిందనిబ్రేక్స్ ఇండియా ప్రతినిధి సుజిత్ నాయక్ ఆదివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ ఈ వ్యూహాత్మక చర్య పెరుగుతున్న ట్రాక్టర్ విభాగంలో కంపెనీ స్థానాన్ని మరింత పటిష్టం చేస్తుందన్నారు. దాని రెవియా బ్రాండ్ పోర్ట్ఫోలియోను విస్తరిస్తుందన్నారు. రెవియా యూటీటీఓ అనేది ప్రసార వ్యవస్థలు, తడి బ్రేక్లు, హైడ్రాలిక్స్, ఆధునిక ట్రాక్టర్ల తుది డ్రైవ్లలో ఉపయోగం కోసం అధిక-పనితీరు గల సార్వత్రిక కందెన, మృదువైన, శబ్దం లేని బ్రేక్ కార్యకలాపాలను అందించడానికి రూపొందించ బడిందన్నారు. రెవియా యూటీటీఓ ఏపీఐ జీఎల్4 ప్రమాణాలకు అనుగుణంగా ఉంటుందన్నారు. ఇది నాణ్యత, విశ్వసనీయతను నిర్ధారిస్తుందన్నారు. అదనంగా, సూత్రీకరణ తీవ్రమైన పరిస్థితులలో తుప్పు రక్షణ, స్థిరమైన పనితీరును అందిస్తుందన్నారు. ఇది బ్రేక్లు, ప్రసార వ్యవస్థల దీర్ఘాయువుకు దోహదం చేస్తుందన్నారు. తడి బ్రేక్ సిస్టమ్స్ యొక్క ప్రముఖ ఓఈయమ్ తయారీదారుగా, బ్రేక్స్ ఇండియా ట్రాక్టర్ ఆయిల్ విభాగంలో తన స్థానాన్ని బలోపేతం చేయడానికి బాగా స్థానం పొందిందిరెవియా యూటీటీఓ ప్రవేశపెట్టడంతో, ట్రాక్టర్ పరిశ్రమ యొక్క అభివృద్ధి చెందుతున్న అవసరాలను తీర్చగల అధిక-నాణ్యత, మన్నికైన ఉత్పత్తులను అందించే మా బ్రాండ్ వాగ్దానాన్ని తాము బలోపేతం చేస్తున్నామని అన్నారు.

# స్వేరో నెట్వర్క్ సిద్దిపేట జిల్లా కమిటీ రద్దు

**–స్వేరో నెట్వర్క్ తెలంగాణ రాష్ట్ర చీఫ్ కన్వీనర్ బలుగురి దుర్గయ్య**

చిన్నకోడూర్ ,మార్చి9(ప్రజా జ్యోతి)

ఆయా జిల్లాలోని స్వేరో నెట్వర్క్ తెలంగాణ రాష్ట్ర చీఫ్ కన్వీనర్ బలుగురి దుర్గయ్య స్వేరో రాష్ట్ర అధ్యక్షులు చిలకపత్తిని వీరయ్య ఆదేశాల మేరకు. స్వేరో నెట్వర్క్ సిద్దిపేట జిల్లా కమిటీని పూర్తి స్థాయిలో రద్దు చేయడం అయినదని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా నూతన కమిటీని త్వరలోనే బుర్ర సురేష్ కుమార్ స్వేరో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మాతంగి తిరుపతి స్వేరో రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి నూతన జిల్లా కమిటీ నియామకం అతి త్వరలోనే నియామక పత్రాలను త్వరలోనే జిల్లా నాయకులకు తెలియజేయడం జరుగుతుందని ఆదేశాలను పాటించి అతి త్వరలో ఏర్పడబోయే సిద్దిపేట జిల్లా శిరో నాయకులందరూ కమిటీకి స్వేరో నెట్వర్క్ను ఘనవిజయమైన వైభవం జిల్లాలో కనబడుస్తారని ఆశిస్తు న్నామన్నారు.

# మార్ శెట్టి సాయి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎంపీ రఘునందన్ రావు

**– ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన రఘునందన్ రావు**



శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చ్ 09

హైదరాబాద్ నగర శివారులోని గండి మైసమ్మ ప్రాంతంలో గల శ్రీకృష్ణ నగర్ కాలనీలో నివాసముంటున్న మార్ శెట్టి లత,వెంకటేష్ దంపతుల కుమారుడు మార్ శెట్టి సాయి లఖన్,జన్మదిన వేడుకలు ఆదివారం నాడు స్వగృహంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన మెదక్ పార్లమెంటు సభ్యులు ఎం,రఘునందన్ రావు ,జన్మదినం జరుపుకుంటున మార్ శెట్టి సాయి లఖన్ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, శ్రీనివాస్, హాజరై సాయి లఖన్ ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకుల విజయ, మార్ శెట్టి భరత్, కొండ సందీప్ కుమార్, సాయి, పార్థసారథి, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# మోమిన్ పేట్ సీఐ గా జి వెంకటే

మోమిన్ పెట్ మార్చి 9(ప్రజా జ్యోతి )



బాధ్యతల స్వీకరణ నవతెలంగాణ మోమిన్పేట్. మోమిన్పెట్ నూతన సిఐగా జి వెంకటే ఆదివారం తన ఛాంబర్లో పదవి బాధ్యతలు చేపట్టారు ఇదివరకు పనిచేసిన మోమిన్ పేట్ సీఐ నవీన్ కుమార్ బదిలీపై వెళ్ళారు ఐజి ఆఫీసులో సీఐ గా పనిచేస్తున్న జి వెంకటే మో మిన్ పేట సీఐ గా పదవి బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మో మిన్ పేట్ సర్కిల్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ కు కృషి చేస్తానని తెలిపారు.

## ఘనంగా పవనసుత భజన మండలి 20 వార్షికోత్సవ వేడుకలు





**చేర్యాల ప్రజాజ్యోతి :**

పట్టణంలోనిశ్రీ లక్ష్మీ గణపతి అభయాంజనేయ స్వామి దేవాలయం లో పవనసుత భజన మండలి 20 వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా భజన మండలి సభ్యులు ఆంజనేయ స్వామి వారికి నానా విధాల ఫలాభిషేకం అఖండ భజన నిర్వహించారు. శనివారం ఉదయం ఆరు గంటలకు నగర సంకీర్తన తో ప్రారంభించారు. ఉదయం తొమ్మిది గంటలకు అఖండ భజన లో భక్తులు ఆదివారం ఉదయం తొమ్మిది గంటల వరకు భజన కార్యక్రమం 24 గంటలు కొనసాగించారు. నానా రకాల పండ్లతో ఆంజనేయ స్వామివారికి అభిషేకం నిర్వహించారు. పూజల అనంతరం అన్నప్రసాద వితరణ చేపట్టారు. రాత్రి ఏడు గంటలకు అభయ ఆంజనేయ స్వామి వారి పల్లకి సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భజన మండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ని కలిసిన చేర్యాల రెవెన్యూ డివిజన్ అఖిలపక్ష నాయకులు



**చేర్యాల ప్రజాజ్యోతి :**

చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కై కార్యాచరణలో భాగంగా అసెంబ్లీ లో చర్చకు తీసుకురావాలని కోరుతు ఆదివారం రోజున జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ని కలిశారు చేర్యాల రెవెన్యూ డివిజన్ (జేఏసీ) అఖిలపక్ష నాయకులు కలిసిన వారిలో జేఏసీ చైర్మన్ వకులాభరణం నర్సయ్య పంతులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాల్ నర్సయ్య , సీపీఎం జిల్లా కార్యదర్శి అముదాల మల్లారెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బురుగు సురేష్, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఒగ్గు రాజు మాజీ ఎంపీపీ మెడిశెట్టి శ్రీధర్, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తి రెడ్డి, సీపీఎం జిల్లా కమిటి సభ్యులు కొంగరి వెంకట మావో, టీడీపీ పట్టణ అధ్యక్షులు మిట్టపల్లి నారాయణ రెడ్డి, బీజేపీ నాయకులు పోతుగంటి రాందాస్ ఉన్నారు.

# ఘనంగా లయోలా మోడల్ స్కూల్ 35వ వార్షికోత్సవ వేడుకలు

**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి09 (ప్రజా జ్యోతి)**

పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ కుంట్లూరు పరిధిలోని లయోలా మోడల్ స్కూల్ 35వ వార్షికోత్సవ వేడుకలు కుంట్లూరులో ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్, రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షుడు సామ రంగారెడ్డి హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, సుపరిశీలితమైన విద్య విద్యార్థులకు ఉన్నత భవిష్యత్‌కు బలమైన పునాది వేస్తుందని అన్నారు. విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడానికి, వారిలో నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి లయోలా మోడల్ స్కూల్ చేస్తున్న కృషిని ప్రశంసించారు. స్కూల్ కరస్పాండెంట్ కొత్త రవీందర్ గౌడ్ మాట్లాడుతూ లయోలా హైస్కూల్ గత 35 సంవత్సరాల వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని మా స్కూల్లో చదివిన ఎంతోమంది విద్యార్థులు డాక్టర్లు టీచర్లు పోలీస్ ఆఫీసర్లు కావడం చాలా అభినందనీయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలోహయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి. నాగరాజు గౌడ్,హయత్ నగర్ మనసురాబాద్ డివిజన్ల కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్ రెడ్డి కొప్పుల నర్సింహారెడ్డి,పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ మాజీ చామ సంపూర్ణ విజయ శేఖర్ రెడ్డి,టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఈదమ్మల బలరాం, మాజీ కౌన్సిలర్ జోర్కా శ్రీరాములు, జోర్క రాము, స్కూల్ కరస్పాండెంట్ కొత్త రవీందర్ గౌడ్, చైర్మన్ కొత్త అభినందన్ గౌడ్, తారుమతిపేట్ పేట బ్రాంచ్ ప్రిన్సిపాల్



ప్రహర్ష గౌడ్, హెడ్మాస్టర్ శైలజ ఈ కార్యక్రమంలో పాల్గొని, వార్షిక ప్రగతిని తెలియజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అంతేకాకుండా విద్యార్థులకు వివిధ విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి పురస్కారాలు అందజేశారు. పాఠశాల అభివృద్ధిలో తోడ్పడుతున్న తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేడుకలు విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రముఖులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో సాదు శ్రీనివాస్, జోర్కా జగన్ ముదిరాజ్, నక్క రాజేష్ గౌడ్ పూర్వ విద్యార్థులు, స్థానిక కౌన్సిలర్లు నాయకులు, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు బృందం, స్కూలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆరకటికల ఆత్మీయ సమ్మేళనం

**– పాల్గొన్నతెలంగాణ రాష్ట్ర ఆరే కటిక సంఘం నాయకులు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చెకోలేకార్ శ్రీనివాస్**

**ముషీరాబాద్, మార్చి 09 (ప్రజా జ్యోతి) :**

తెలంగాణ రాష్ట్ర ఆరే కటిక సంఘం నాయకులు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చెకోలేకార్ శ్రీనివాస్ నాయకత్వంలో జియాగూడ ఎకే భవన్లో ఆరెకటిక ఆత్మీయ సమ్మేళనం విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా చేకోలేకార్ శ్రీనివాస్ మాట్లాడుతూ కేవలం కుల సంఘం సమావేశం అని, రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా కుల అభివృద్ధికి ఐకమత్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలని అన్నారు. రాష్ట్ర చరిత్రలో ఓ నిండు సభలో సీఎం ఆరెకటికల అభివృద్ధి గురించి సంబంధిత కుల నాయకుడైన శ్రీనివాసును కుల సమస్యలను తమ దృష్టికి తేవాలని సూచించడం గొప్ప శుభ పరిణామం అని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 11వ తేదీన తెలంగాణ రాష్ట్ర మంత్రులతో కులం యొక్క సమస్యలపై చర్చించడానికి సమావేశం నిర్వహించనున్నామ ని చెప్పారు. ఈ సమావేశానికి రాష్ట్ర నలుమూలల నుంచి కుల బంధువులందరూ పెద్ద ఎత్తున తరలిరావాలని పేరుపేరునా కోరారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా తమ బాధ్యతను గుర్తెరిగి ఈ సమావేశానికి పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. 11వ తేదీన జరగనున్న సమావేశానికి కొందరు పార్టీ మీటింగుగా రంగు పూస్తున్నారని, అది కేవలం తమ కులానికి సంబంధించిన సమావేశంగా గుర్తించాలని పేర్కొన్నారు. అంతేగాక తన వ్యక్తిగత రాజకీయ అవసరాలకు ఈ సమావేశానికి ఎలాంటి ముడి




లేదని స్పష్టత ఇచ్చారు. ఐదు ప్రధాన డిమాండ్లతో 11వ తేదీ సమావేశాన్ని విజయవంతం చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి కుల బంధువు జంటలుగా వస్తే బాగుంటుందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని కులాభివృద్ధిని ఆకాంక్షించే ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా సమావేశానికి తరలిరావాలన్నారు. ఆరేకటిక కుల సంఘం నాయకులు, ఆరెకటిక మోండేదార్ సంఘం అధ్యక్షులు కాంలేకర్ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జియా గూడా మొండి దారి అసోసియేషన్ నాయకులు కాంలేకార్ శ్రీనివాస్ తో పాటు ఆరెకటిక సంఘాల ప్రతినిధులు వి.శశికాంత్ రావు, టీ.నర్సింగ్ రావు, దివాకర్ లాల్, దర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు మెరుగైన జీవితం కోసమే కులగణన సర్వే

**– రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు బాలలక్ష్మి**

**దుబ్బాక ప్రజాజ్యోతి :**

బీసీ కులాలకు మెరుగైన జీవితాన్ని అందించడం కోసమే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ కులగణన సర్వే నిర్వహించారని తెలిపారు రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు బాలలక్ష్మి.ఆదివారం సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం పరిధిలోని కొండాపూర్ గ్రామంలో ఓ గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు బాలలక్ష్మిని గౌరవపూర్వకంగా కలిశారు తెలంగాణ రాష్ట్ర బీసీ బహుజన సంక్షేమ సంఘం యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు సింగోజు మురళీకృష్ణ ఆచార్యులు. ఈ సందర్భంగా కమిషన్ సభ్యులు బాలలక్ష్మీతో ఉద్యమకాలం నాటి నుండి నేటి వరకు బీసీల స్థితిగతులపై చర్చించారు. అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో జరిగిన బిసి కుల గణనపై చర్చించారు. ఈ సందర్భంగా బీసీ కులాలకు,శ్రమనే ఆధారంగా చేసుకుని బతికే వారికి మెరుగైన జీవితాన్ని అందించేందుకు కావాల్సిన చర్యలు తీసుకొనుటకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని బాలలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర నాయకులు వాసురి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.